



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గ్రేటర్ హైదరాబాద్
శుక్రవారం 4 జూలై 2025 పేజీలు 11

స్వచ్ఛ్ శేరిలింగంపల్లికి ప్రతి ఒక్కరు

## సహకరించాలి

ఎమ్మెల్యే గాంధీ



శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : స్వచ్ఛ్ శేరిలింగంపల్లికి అందరూ కృషి చేయాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. గురువారం చందానగర్ సర్కిల్ మియాపూర్ మెట్రో స్టేషన్ నుండి బిహెచ్ఈఎల్ చౌరస్తా వరకు అదేవిధంగా సైబర్ టవర్స్ నుండి హైటెక్స్ వరకు ఇరువైపుల ప్రధాన రహదారులలో పారిశుధ్య నిర్వహణకు కేటాయించిన 3 చెత్త ఆటోలను డీసీ మోహన్ రెడ్డి,ఏఎంఓహెచ్ డా. రవి,,కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావులతో కలిసి జెండా ఊపి ఎమ్మెల్యే గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారికి ఆటోకు చెందిన కీస్ అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం స్వచ్ఛ హైదరాబాద్ స్వచ్ తెలంగాణ నినాదంతో గ్రేటర్ హైదరాబాద్ లో ఏ ప్రాంతంలో అయినా చెత్త రోడ్డు పక్కన వేయకూడదని ఉద్దేశంతో ఎన్నో చెత్త ఆటోలను తీసుకొచ్చి చెత్తను సేకరించడం జరుగుతుందన్నారు. రహదారులలో ఎప్పటికప్పుడు చెత్త చెదారం తొలగించి రోడ్ల ను పరిశుభ్రంగా ఉంచాలని ,లబ్ధిదారులకు జీవనోపాధి లభిస్తుంది అని ,వారి జీవితాల్లో వెలుగు నింపినట్లు ఉంటుంది అని, అదేవిధంగా ఆటోలు కాలనీ లలో ప్రతి ఇంటి నుండి చెత్త సేకరించి డంప్ యార్డ్ కి తరలిస్తారని, వీధులలో పేరుకుపోయిన చెత్తకుప్పలను కుడా తొలగిస్తారని, స్వచ్ఛ కాలనీలు గా తీర్చిద్దిదటంలో ఎంతో ప్రాముఖ్యత వహిస్తాయని, ప్రతి కాలనీ పరిశుభ్రత పాటించినప్పుడే రోగాలను దరిచేరుకుండా చేయగలమని ప్రజలందరూ దీనికి సహకరించి ప్రతి ఒక్కరు ఇంట్లోని చెత్తను జిహెచ్ఎంసి నుంచి వచ్చిన ఆటోలో మాత్రంమీ వేయాలని ఎమ్మెల్యే గాంధీ చెప్పారు. స్వచ్ఛ శేరిలింగంపల్లికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్ వైజర్ శ్రీనివాస్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్,నర్సింహ గౌడ్, నర్సింహ, నిఖిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎండిఏలో నిధులు ఫుల్

- డెవలప్‌మెంట్ అప్రూవల్స్ కోసం వెయిటింగ్
- ఎలివేటెడ్ కారిడార్స్, అండర్‌పాసుల నిర్మాణాల్లో వేగం
- ల్యాండ్ పూలింగ్‌పై ప్రత్యేక దృష్టి.. భవిష్యత్ లే అవుట్లు
- బిల్డింగ్ పర్మిషన్లలో పురోగతి
- మాస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్ అందుబాటులోకి..
- డ్రాఫ్ట్‌పై 15వ తేదీ వరకు అభిప్రాయ సేకరణ
- మీడియా సమావేశంలో హెచ్ఎమ్‌డీఏ కమిషన్ సర్ఫరాజ్ అమ్మాద్



హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి): హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవపల్‌మెంట్ అథారిటీ ( హెచ్ఎమ్‌డీఏ)కు నిధుల కొరత లేదని, ప్రభుత్వం నుంచి డెవలప్‌మెంట్ అప్రూవల్స్ ఉంటే అభివృద్ధి పనులు చేయడానికి హెచ్ఎమ్‌డీఏ సిద్ధంగా ఉందని హెచ్ఎమ్‌డీఏ కమిషన్ సర్ఫరాజ్ అమ్మాద్ తెలిపారు. హైదరాబాద్ సిటీలో ఎలివేటెడ్ కారిడార్స్, అండర్ పాసులు, స్కైవేల నిర్మాణలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించినట్టు తెలిపారు. గురువారం హెచ్ఎమ్‌డీఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఈ ఏడాది ఆరు నెలల అభివృద్ధి పనులపై హెచ్ఎమ్‌డీఏ కమిషన్ మాట్లాడారు.. హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగా సికింద్రాబాద్‌లో డిఫెన్స్ ఆండ్ ఆర్మీ 'గవర్నమెంట్ ఆఫ్ ఇండియా' పరిధిలోని 163 ఎకరాలను తీసుకుని ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ఏర్పాట్లు చేసినట్టు వెల్లడిరచారు. పాదచారులు ట్రాఫిక్ సమస్యలు ఎదుర్కొకుండా స్కైవేలు ఏర్పాటు చేస్తున్నట్టు వివరించారు. జేఎన్‌టీయూ నుంచి ప్రగతి నగర్ ప్రాంతంలో, కేపీహెచ్‌పీ ప్రాంతాల్లో ప్రస్తుతం రెండు స్కై వేలు నిర్మాణాలు చేపడుతున్నట్టు చెప్పారు. హెచ్ఎమ్‌డీఏ ఆధ్వర్యంలో ల్యాండ్ పూలింగ్ విధానంలో లే అవుట్లు చేస్తున్నామన్నారు. వందలాది ఎకరాల్లో లే అవుట్లు చేస్తున్నట్టు తెలిపారు. భవిష్యత్‌లో ల్యాండ్ పూలింగ్ విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు వెల్లడిరచారు. ప్రస్తుతం ప్రతాప్ సింగారంలో లే అవుట్ చేశామన్నారు. లేమురులో లే అవుటు నిర్మాణ పనులు పూర్తి అయినప్పటీకి ప్లాట్లు యాక్షన్‌లో

మిగతా 2లో

## నష్టపోయిన కుటుంబానికి అండగా ఉంటాం

-మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



అమీర్ పేట,మేజర్ న్యూస్:సనత్ నగర్ డివిజనులోని రాజరాజేశ్వరినగర్ లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా నష్టపోయిన కుటుంబానికి అండగా ఉంటామని మాజీమంత్రి,సనత్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ హామీ ఇచ్చారు.గురువారం ఉదయం బాధితులైన రవి,మాధురి దంపతులు అద్దెకు ఉంటున్న ఇంట్లో షార్ట్ సర్క్యూట్ జరిగి ఇంట్లోని సామాగ్రి పూర్తిగా కాలిపోయాయి.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని బాధితులను పరామర్శించారు.

మిగతా 2లో

## బాలానగర్‌లో నాలాలను పరిశీలించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని నాలా ఆక్రమణల గురించి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఫిర్యాదులు చేయగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ నాలాలను పరిశీలించారు. కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ నాలను పరిశీలించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ బాలానగర్ నాలా ఆక్రమణల గురించి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఫిర్యాదులు చేయగా ఏవీ రంగనాథ్ గురువారం క్షేత్ర స్థాయిలో కళ్యాణి నగర్, సాయి నగర్, వినాయక్ నగర్, చెరబండ రాజు నగర్ లలో పర్యటించి ఏవీ రంగనాథ్ తక్షణం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు పెద్ద ఎత్తున చెరువులు, నాళాలు కబ్జాలను ప్రోత్సహించిందని అన్నారు. అదేవిధంగా వర్షాల కారణంగా జన జీవనం అతలాకుతలం అయిందని, గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్న చర్యలు చేపట్టలేరని అన్నారు. అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీర్, కలెక్టర్, కమిషనర్ కు ఎన్ని సార్లు వినతి పత్రాలు ఇచ్చినా పట్టించుకోలేదన్నారు. బాలానగర్ నాలా ఆక్రమణలు అన్ని క్లియర్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ నాలా వల్ల ఇళ్లలోకి నీళ్లు చేరి కళ్యాణ్ నగర్, చెరబండ రాజు కాలనీ, రాజు కాలనీ, వినాయక్ నగర్ మునిగిపోతున్నాయి. అని గతంలో బిఆర్ఎస్ హయాంలో అనేక సార్లు ఫిర్యాదులు చేసిన పట్టించు కోలేదు అని రంగనాథ్ ఇప్పుడైనా సరే సామాన్య ప్రజలకు న్యాయం చేసి, నాళాల పై కబ్జాలు చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మిగతా 2లో

# ఆధునిక విద్యా విధానం వైష్ణవి ఒలంపియాడ్ స్కూల్ లక్ష్యం

- రాష్ట్రంలో ఏఐ టెక్నాలజీ నిఅందిస్తున్న మొదటి స్కూల్
- ఐఐటి ,జేఈఈ, నీట్, ఫౌండేషన్ ,సువిశాలమైన తరగతి గదులు
- సైన్స్, కంప్యూటర్ ల్యాబ్‌లు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన







హైదరాబాద్ మేజర్ న్యూస్ ( సిటీ ప్రతినిధి):సికింద్రాబాద్ వారసిగూడ లోని పేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్న ఉద్దేశంతో వైష్ణవి ఒలంపియాడ్ స్కూల్ 2012 సంవత్సరంలో సికింద్రాబాద్ లోని వారసి గూడ తమ పాఠశాలను స్థాపించా మని పాఠశాల డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ , ప్రిన్సిపల్ సరితా రెడ్డి సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ... నేటితరం విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందిం చాలన్న ఉద్దేశంతో తమ పాఠశాలను 13 ఏండ్లుగా నిర్వహిసు న్నామని తెలిపారు. విద్యార్థులకి అర్థమయ్యే రీతిలో విద్యనందించి వారిని ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతున్నట్టు తెలిపారు. ఈ ఏడాది పదో తరగతి పరీక్ష ఫలితాల్లో తమ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించారని చెప్పారు. సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధించామని నాడు గ్రేడ్లలోనైనా నేడు మార్కులలోనైనా తమ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారని హర్షం వ్యక్తం చేశారు. తమ పాఠశాలలో పేద, మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రుల ఆర్థిక పరిస్థితులకనుగుణంగా ఫీజులుంటాయని తెలిపారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులసే విలువలతో కూడిన విద్యను అందిస్తు అదేవిధంగా క్రీడలు సంస్కృతిక కార్యక్రమాలలో శిక్షణ ఇస్తున్నామన్నారు. మా వైష్ణవి ఒలంపియాడ్ లో చదివిన విద్యార్థులు ఉన్నతమైన రంగాల్లో స్థిరపడ్డారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు.

## నిరుద్యోగ కళాకారుల పాలిట శాపంగా మారుతున్న డైరెక్టర్ మామిడి హరికృష్ణ.-అధ్యక్షులు ఏ. వేంకటేశ్వర్లు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నిరుద్యోగ కళాకారుల పాలిటశాపంగా మారారని,ఆయన హాయంలో నిరుద్యోగ కళాకారులకు ఏలాంటి అభ్యున్నతికి నోచుకోలేదని,ఆయనను ఈ శాఖనుంచి తొలగిస్తేనే,నిరుద్యోగ కళాకారులకు తగిన న్యాయం జరుగుతుందని నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏ. వేంకటేశ్వర్లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం రెడ్‌హిల్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూఏ టి.ఆర్.ఎస్.ప్రభుత్వ హాయంలో నాటి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ప్రత్యేకంగా అప్పటి సి.ఎం. కె.సి.ఆర్.కు 362 మంది నిరుద్యోగ కళాకారుల లిస్టును పంపించడం జరిగిందని, ఆ లిస్టు సెక్రెటరియేట్‌నుంచి మామిడి హరికృష్ణవద్దకు వచ్చిన,తిరిగి ప్రభుత్వానికి ఏలాంటి నివే దికను అందజేయకుండా కాలయాపన చేయడంవల్ల,నిరుద్యోగ కళాకారులు తీవ్ర నష్టానికి గురిఅయ్యారని ఆయన చెప్పారు. డైరెక్టర్‌కు నిరుద్యోగ కళాకారులమీద ఏమాత్రం ప్రేమలేదని, కేవలం ఆయనకు కమీషన్లమీదే శ్రద్ధ ఉందని,ఆయనను ఈ శాఖనుంచి బదిలీ చేయాలని, అప్పట్లోనే ఏమ్మెల్సీ కె. కవితనుకూడకల్సినప్పుడు ఆమెకూడ 482 మంది పేర్ల లిస్టును రాసి,నాటి సి.ఎం. కె.సి.ఆర్.కు పంపించినప్పటికి,డైరెక్టర్‌మాత్రం అప్పట్లో ఏమాత్రం రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికను అందజేయకపోవడంవల్లనే,తాము ఉద్యోగాలకు నోచుకోలేని దుస్థితి నెలకుందని ఆయన ఆవేదనను వ్యక్తంచేశారు. . మామిడి హరికృష్ణ ఈ శాఖలోనే సుమారు 10 ఏళ్ళపాటు విధులు నిర్వహిస్తున్నాడని,ఆయనను బదిలీ చేస్తేనే నిరుద్యోగ కళాకారులకు పూర్తి న్యాయం కలుగుతుందని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## సుందరీకరణతో చెరువులకు పూర్వ వైభవం: కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : చెరువులో మురుగు నీటిని కలుషితం కాకుండా పరిరక్షిస్తామని శుద్ధ జలాలతో ఉండేలా చర్యలు చేపడతామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. ప్రత్యేక ఛానల్ ద్వారా మురుగు నీటిని దారి మళ్లిస్తామన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపి చెరువు, చాకలి చెరువులను ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులతో, స్థానిక నాయకులతో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ పరిశీలించారు. కాలనీల నుంచి వచ్చే మురుగు నీరు గోపి చెరువు, చాకలి చెరువులో చేరుతుండటంతో కలుషితం అవుతున్నందున యుద్ధప్రాతిపదికన పరిశుభ్రత చర్యలు చేపడతామన్నారు. ప్రత్యేక డైవర్షన్ ఛానళ్లను ఏర్పాటు చేసి మురుగునీరు చేరకుండా చూస్తామని, అధికారులు తగు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. చెరువులను సుందరీకరించి ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ పేర్కొన్నారు.

## పత్తి బసవ శివకు మియాపూర్ డివిజన్ బీజేపీ ఎస్సీ మోర్చ అధ్యక్ష పదవి బాధ్యతలు



మియాపూర్,,మేజర్ న్యూస్ : పత్తి బసవ శివకు మియాపూర్ డివిజన్ బీజేపీ ఎస్సీ మోర్చ అధ్యక్ష పదవి బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన గురువారం శేరిలింగంపల్లి బిజెపి పార్టీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు ,శేరిలింగంపల్లి నియోజక వర్గం ఇంచార్జీ మారబోయిన రవికుమార్ యాదవ్ ను ఆయన కార్యాలయంలో కలిసి పత్తి బసవ శివ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం తాను చేసిన సేవలను గుర్తించి శేరిలింగంపల్లి మియాపూర్ డివిజన్ బీజేపీ ఎస్సీ మోర్చ అధ్యక్షుడుగా నియమించారని అన్నారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ ను బసవ శివ శాలువాతో సత్కరించారు.పార్టీకోసం మరింత కృషి చేస్తానని శివ అన్నారు. ఈ కార్యక్రమంలో ఓంకార్ నగర్ కాలనీ వాసులు కులపెద్దలుచల్ల నరసింహ,కళ్లెం వెంకన్న, కళ్లెం బ్రహ్మానందం బిజెపి కార్యకర్తలు గరుడ సురేష్ కుమార్ గరుడ సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన కుటుంబానికి అండగా ఉంటాం

**మొదటి పేజీ తరువాయి :**వారినిఅడిగి ప్రమాదానికి సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు.తాము బయటకు వెళ్లిన సమయంలో ప్రమాదం చోటుచేసుకుందని, ఆ సమయంలో ఇంట్లోనే ఉన్న 7 సంవత్సరాల తమ కుమారుడు మాన్విత్ ప్రమాదం గురించి ఫోన్ లో తమకు తెలపగా, హుటాహుటిన చేరుకున్నామని దంపతులు చెప్పారు.బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ వ్యక్తి గతంగా రూ.50వేలు ఆర్థిక సహాయం అందజేశారు.అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆయన వారికి ధైర్యం చెప్పారు. అమీర్ పేట డిప్యూటీ తహసీల్దార్ బాలరాజ్, ఆర్ఐ కిరణ్ లు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు.ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు సురేష్ గౌడ్, ఖలీల్,శేఖర్,రాజేష్ ముదిరాజ్,జమీర్ తదితరులు ఉన్నారు.

## హెచ్ఎండిఏలో నిధులు ఫుల్

**మొదటి పేజీ తరువాయి :**పెట్టలేదన్నారు. చెరువులు, కుంటల పరిరక్షణలో భాగ్నంగా హెచ్ఎమ్‌డీఏ పరిధిలో 3,532 గుర్తించినట్టు తెలిపారు. ఇందులో కొన్ని లోకేషన్ వెరిఫికేషన్ కూడా పూర్తి నోటిఫికేషన్ ఇచ్చామన్నారు. గతంలో కంటే ఈ ఏడాది ఆరునెలల్లో బిల్డింగ్ పర్మిషన్లలో పురోగ్నతి సాధించామన్నారు. 2023లో 1,361 అప్లికేషన్లకు అప్రువల్ ఇస్తే ప్రభుత్వానికి వచ్చిన ఆదాయం రూ.565 కోట్లు కాగా.. ఈ ఏడాది ఆరు నెలల్లో 922 ఆప్లికేషన్లకు అప్రువల్ ఇవ్వడంతో రూ.519 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. భవిష్యత్ మాస్టర్ ప్లాన్‌కు సంబంధించి ప్రస్తుతం డ్రాఫ్ట్ వర్క్ పూర్తి చేసినట్టు తెలిపారు. డ్రాఫ్ట్ కాపీ కూడా అందరికీ అందుబాటులో ఉంచామన్నారు. డ్రాఫ్ట్‌పై ప్రజా అభిప్రాయాలను తెలియజేయాల్సిందనీ తెలిపారు. జూల్కై 15వ తేదీ వరకు డ్రాఫ్ట్‌పై ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయొచ్చని సూచించారు. వచ్చే ఏడాది మార్చి, ఏప్రిల్ వరకు మాస్టర్ ప్లాన్ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంటుందని వివరించారు. లేమూరు లే అవుట్‌లో ల్యాండ్ ఓనర్స్‌కి సంబంధించి ప్లాట్స్ సర్టిఫికేట్లు ఇచ్చారు కానీ పొజిషన్ చూపించలేదని.. రిజిస్ట్రేషన్ కూడా ఇవ్వలేదని కమిషనర్‌ను ప్రశ్నించగా.. టెక్నికల్ సమస్యతో ప్లాటింగ్ నెంబర్ ఇవ్వడంలో జాప్యం జరిగిందని, త్వరలో సమస్యను పరిష్కారిస్తామని బదులిచ్చారు. గ్రీన్‌ఫీల్డ్ రెడియల్ రోడ్డు నిర్మాణంలో భాగ్నంగా టెండర్స్ ప్రక్రియపై ప్రశ్నించగా.. ఈ విషయం హైకోర్టులో ఉందని , త్వరలో ఆర్డర్ రానుందని, రాగానే పనులు వేగ్నవంతం చేస్తామని కమిషనర్ చెప్పారు. ఇందుకు సంబంధించిన ల్యాండ్ సమస్యలు కూడా పరిష్కారం అవుతున్నట్టు వివరించారు.ఈ సమావేశంలో హెచ్ఎండిఏ జాయింట్ కమిషనర్ కోట శ్రీవత్స మరియు సెక్రటరీ ఉపేందర్ రెడ్డి , సి ఈ రవీందర్ సిజిఎం పరంజ్యోతి (హెచ్ జి సి ఎల్),అర్బన్ ఫారెస్ట్ డైరెక్టర్ ప్రసాద్, ప్లానింగ్ డైరెక్టర్ విద్యాధర్, జీవన్ ఎండి (హుంట) సిఐఓ రహమతుల్లాక్ ,సిపిఓ లు యశ్వంత్ రావు, ప్రసాద్ ,రవీందర్ రెడ్డి , వికాస్ , పద్మప్రియ ఎల్ పి ఓ, అర్చన ఎల్ ఏ ఓ, పాల్గొన్నారు

### బాలానగర్‌లో నాలాలను పరిశీలించిన హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్

**మొదటి పేజీ తరువాయి :** ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పుష్పా రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, పులి శ్రీకాంత్ పటేల్, ఎ. బ్లాక్ ఉపాధ్యక్షుడు యుగంధర్ రెడ్డి, ఆకుల నరేందర్, పులి శివకుమార్ గౌడ్, మధు మోహన్, భరత్, కల్యాణ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు యూసఫ్ భాయ్, మహిళా అధ్యక్షురాలు రేణుక, మహేందర్, శేఖర్ గజానంద్, జల్లా శివ, సాయి భారతి, రవి గౌడ్, సదా గౌడ్, శ్రీకాంత్ గౌడ్, రామ్మోహన్, అనిల్, సత్యపాల్, కాలనీ వాసులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## ధర్నా



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తమ సమస్యల సాధన కోసం ఇందిరా పార్క్ వద్ద గల ధర్నా చౌక్ లో ధర్నా నిర్వహించారు.సీ ఐ టీ యూ ఆధ్వర్యంలో ఈ ధర్నా జరిగింది

## వికలాంగుల మహా గర్జనను విజయవంతం చేయండి

### విహెచ్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఎన్నికల సమయంలో వికలాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ హైదరాబాదు నగరంలో వచ్చే నల ఆగస్టు 13న వికలాంగుల మహా గర్జనను నిర్వహిస్తున్నామని వీహెచ్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ వెల్లడించారు. ఈ మేరకు గురువారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో జరిగిన రాష్ట్రస్థాయి నేతల సదస్సుల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడిచిన వికలాంగుల ఎన్నికల హామీలను నెరవేర్చకపోవడం గర్హనీయమన్నారు. ఈనెల ఐదు లోపు పెండింగ్ లో ఉన్న వికలాంగుల డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. పెన్షన్ల పెంపుతో పాటు ప్రభుత్వ శాఖలలో క్యాడర్ స్ట్రెంత్ ప్రకారం నాలుగు శాతం ఉద్యోగాలు భర్తీ చేయాలన్నారు. వారి 25 డిమాండ్లను నెరవేర్చే దిశగా తమ పోరాటాలు సాగుతాయని అన్నారు. చైతన్యవంతమైన, నిర్మాణపరమైన వికలాంగుల వర్గం పోరాటాలకు సిద్ధంగా ఉండాలని ఆయన కోరారు. వికలాంగుల డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చకుంటే హైదరాబాదు నగరాన్ని దిగ్బంధం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో వికలాంగ నేతలు ఎల్ గోపాల్ రావు, అందే రాంబాబు ,సుజాత సూర్యవంశం, సామినేని భవాని చౌదరి, చెరుకు నాగభూషణం, కాళ్ల జంగయ్య, కొల్లి నాగేశ్వరరావు, ఎం శ్రీనివాసులు, మురుగాడి నరసింహ, వెంకటరెడ్డి, నరసింహ, వంశరాజ్ రామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.

## క్లినిక్ నుంచి కెమెరా వరకు డాక్టర్ల కోసం డాక్టర్ రూపొందించిన వీడియో బూట్ క్యాంప్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జీవితాలను రక్షించేందుకు డాక్టర్లు దశాబ్దం పాటు విద్యాభ్యాసం చేస్తారు. రోజుకు 12 గంటల పనితో ఆరోగ్యం అందిస్తారు. వారి చేతులు ఆరోగ్యం తెస్తాయి, వారి మాటలు మానసిక శాంతిని కలిగిస్తాయి. అయినా, ఈ కాలంలో డాక్టర్లు చాలామంది క్లినిక్ గోడలకే పరిమితమైపోతున్నారు. ఈ రోజుల్లో ప్రజలు ఆరోగ్య సమాచారం కోసం రీల్స్, స్టోరీస్ , యూట్యూబ్ వీడియోలను ఆశ్రయిస్తున్నారు. డాక్టర్ మణి పవిత్ర, ఓ ఆర్థోడాంటిస్ట్, మహిళా ఆంట్రప్రెన్యూర్, డిజిటల్ నాయకురాలు, ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇది డాక్టర్లను కెమెరా ముందు ఆత్మవిశ్వాసంతో మాట్లాడేలా, తమ కథనాలు, అనుభవం, కరుణతో ప్రజలతో జత కట్టేలా ప్రోత్సహిస్తుంది. తాజాగా ముగిసిన మొదటి బూట్ క్యాంప్లో భారత్ నలుమూలల నుంచి 20 మంది డాక్టర్లు పాల్గొన్నారు. డా. సతీష్ వి కామత్ (ఆంకో సర్జన్ %–% ముంబయి), డా. రాహుల్ (యూరాలజిస్ట్ %ు% కిడ్నీ ట్రాన్స్ప్లాంట్ సర్జన్ %–% లక్నో), డా. విశ్వనాథ్ పోలినేని (ప్లాస్టిక్ సర్జన్ %–% గుంటూరు), డా. ఇర్ఫాన్ (పెడియాట్రిక్ లాపరోస్కోపిక్ సర్జన్), డా. లావణ్య (గైనకాలజిస్ట్ %ు ×ఎఫ్% స్పెషలిస్ట్ %–% నర్సీపట్నం, విశాఖపట్నం), డా. గౌతమ్ (ఆంకాలజీ సర్జన్ %–% కర్ణాటక), వీరి వయస్సు 35 నుండి 55 మధ్య. అందరిచేత 10 సంవత్సరాలకు పైగా అనుభవం ఉంది. ఆగస్ట్, సెప్టెంబర్ నెలల బూట్ క్యాంప్లు ఇప్పటికే 'సోల్డ్ ఔట్' కావడం ఈ ప్రోగ్రామ్పై ఆసక్తి ఎంతగానో పెరిగిందని సూచిస్తోంది. ఒక డాక్టర్ వ్యాఖ్యానించారు: "మీరు ఆన్లైన్ లో లేరు అంటే, మీరు ఆఫ్లైన్ లో మృతులే.

స్టోరీటెల్లింగ్

లైట్, ఫ్రేమ్, సౌండ్ వంటి టెక్నికల్ అంశాలు (ఖరీదైన ఎక్విప్మెంట్ లేకుండా) 60 సెకన్లలో విశ్వాసాన్ని కలిగించే కంటెంట్ తయారీ, వైద్య నైతికత %ు% కంప్లయన్స్ మార్గదర్శకాలు. అసలైన డాక్టర్లు మాట్లాడకపోతే, ఆన్లైన్ లో క్వాక్స్ (నకిలీ వైద్యులు) అర్ధసత్యాలతో భయపెట్టి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. కాబట్టి డాక్టర్లు మాట్లాడాలి హృదయపూర్వకంగా, సైన్స్ ఆధారంగా వాస్తవాన్ని 60 సెకన్లలో చెప్పగలిగితే, అది ఫార్వార్డ్ అవుతున్న అబద్ధ కంటే వేగంగా వ్యాపిస్తుంది. డాక్టర్ మణి పవిత్ర చెబుతున్నారు: కళంకిత ఆరోగ్య కంటెంట్ అనేది ప్రపంచంలోనే పెద్ద పెడదారి. ఇన్ఫెక్షన్ కన్నా వేగంగా వ్యాపిస్తోంది. వయసైన డాక్టర్లు, 45 ఏళ్లు పైబడినవారు, ఇంకా డిజిటల్ ప్రెజెన్స్ చేయలేకపోతున్నారు. 'క్లినిక్ టు కెమెరా' వారి కోసం కూడా. ఇండియన్ కంటెంట్ తయారీకి ఇది గొప్ప అవకాశం. ఇప్పటి వరకు ఆన్లైన్ హెల్త్ కంటెంట్ను పాశ్చాత్య దేశాలవి ఆధిపత్యం చెలాయిస్తోంది. మన డాక్టర్ల అనుభవాన్ని మన జనాలకు మన భాషలో అందించాలి. ఈ సంవత్సరం చివరికి ముంబయి, బెంగళూరులో కొత్త సెంటర్లు ఏర్పాటు చేయాలని డాక్టర్ మణి పవిత్ర భావిస్తున్నారు. ప్రతి కేంద్రానికి సుమారు 5000 నుంచి 10,000 చదరపు అడుగుల స్థలం అవసరం ఉంటుంది.

# 9న అఖిల భారత సమ్మె, దేశవ్యాప్త నిరసన కార్యక్రమాలు

### సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ రాష్ట్ర నాయకుల పిలుపు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక, కార్మిక వ్యతిరేక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 9న అఖిలభారత సమ్మె, దేశవ్యాప్త నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక మరియు సంయుక్త కిసాన్ మోర్చా నేతలు వెల్లడించారు. గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ నాయకులు విస్సా కిరణ్ కుమార్, పశ్య పద్మ, పి సాగర్, బిక్షపతి, ప్రభాకర్ ,జక్కుల వెంకటయ్య లతో కలిసి మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావ్ మాట్లాడారు. రైతులు ఎన్నో ఏండ్లగా డిమాండ్ చేస్తున్న కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించకుండా, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయకుండా కేంద్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని అన్నారు. మోడీ ప్రభుత్వం రైతుల పంటలకు న్యాయమైన ధరలు కల్పించకపోగా ఆదాని వంటి కార్పోరేటర్ల చేతుల్లో భారత వ్యవసాయాన్ని బంధిచేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతు రుణ విమోచన చట్టం చేయాలని దీర్ఘకాలికంగా డిమాండ్ చేస్తున్న వినిపించుకోకపోగా కార్పొరేటర్లకు పదేళ్లలో రూ .16 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజనులకు రాజ్యాంగంలో కల్పించిన హక్కులకు విగాథం కలిగిస్తూ చట్ట సవరణలు చేయడమే కాక , ఆపరేషన్ కాగార్ పేరుతో వందలాది ఆదివాసీలను చంపేస్తుందని అన్నారు. అటవీ సంపదను ఆశ్రిత పెట్టుబడిదారులకు కట్టబెడుతూ సుదీర్ఘకాల పోరాటాలతో కార్మిక వర్గం సాధించుకున్న 44 చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చేందుకు కేంద్రం ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. వీటిని వ్యతిరేకిస్తూ జరిపే అఖిలభారత సమ్మె, దేశవ్యాప్త నిరసన కార్యక్రమాలకు ఇచ్చిన ఉమ్మడి పిలుపును విజయవంతం చేయాలని ప్రజలందరికీ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## రామచంద్రరావు నాయకత్వంలో బీజేపీ సత్తా చాటుతాం : కార్పొరేటర్ సునీత యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచంద్రరావు ని గురువారం మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సునీత యాదవ్ మాట్లాడుతూ...బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా రామచంద్రరావు ఎన్నిక కావడం తనకెంతో సంతోషంగా ఉందన్నారు. పలు మార్లు ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా పోటీ చేయ దంతో పాటు బీజేపీ పార్టీలో వివిధ కీలక పదవులు పొంది రాంచందర్ రావు అందజేసిన సేవలను గుర్తించి ఆయనకు రాష్ట్ర అధ్యక్షుడు పదవి బాధ్యతలు అప్పగించడం జరిగిందని ఈ సందర్భంగా అధిష్టానానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. రాంచందర్ రావు నాయకత్వం లో రాబోయే ఎన్నికల్లో బీజేపీ తన సత్తా చాటుతుందన్నారు. భవిష్యత్తులో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యమ ని కార్పొరేటర్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మౌలాలి డివిజన్ అధ్యక్షుడు శివగౌడ్ ,బిజెపి సీనియర్ నాయకులు పూల పల్లి జగదీష్ యాదవ్, భరత్ భూషణ్ యాద వ్, మురళి, కిరణ్, శ్రీనివాస్ యాదవ్, వెంకటే ష్, బబిత, లలిత, రేఖ, వెంకటరమణ, నటరా జు, రమణ, మోహన్ రావు, రామకృష్ణ, మంజునాథ్, మధుసూదన్, అనిల్ కుమార్, రోహిత్, సాయి,రమేష్ ,జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

### ఇండియన్ డీజే ఎక్స్పో 2025 జూలై 31 నుండి ఢిల్లీలోని ప్రగతి మైదాన్లో




హైదరాబాద్, మేజర్న్యూస్: ఇండియన్ డీజే ఎక్స్పో 2025 తన 10వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటూ జూలై 31 నుండి ఆగస్టు 2, 2025 వరకు ఢిల్లీలోని భారత మండపం, ప్రగతి మైదాన్లో నిర్వహించబడుతుంది. భారతదేశంలోని సంగీత, వినోద వ్యాపారానికి గత పదేళ్లుగా ఏకీకృత వేదికగా సేవలందిస్తున్న ఈ వార్షిక ప్రదర్శనలో 500కి పైగా దేశీయ, అంతర్జాతీయ బ్రాండ్లు పాల్గొంటాయి. ఇవి ప్రో సౌండ్, ప్రో లైట్, ప్రో ఏవీ, డీజే గేర్, పబ్లిక్ అడ్రస్, ఎల్ఈడి డిస్ప్లే సొల్యూషన్స్, స్పెషల్ ఎఫెక్ట్స్ వంటి తాజా సాంకేతిక పరిజ్ఞానాలు, ఉత్పత్తులను ప్రదర్శిస్తాయి.

ఎక్స్పో కన్వీనర్ మాన్యువల్ డయాస్ మాట్లాడుతూ, "10వ డీజే ఎక్స్పో అత్యాధునిక సాంకేతికత, ఉత్పత్తులను ప్రత్యక్షంగా అనుభవించే అరుదైన అవకాశం కల్పిస్తుంది. మ్యూజిక్ ప్రొడక్షన్, ఈవెంట్ ప్రొడక్షన్ లేదా ఎంటర్టైన్మెంట్ టెక్నాలజీ మార్కెట్ప్లేస్లో మీరు ఎవరికైనా ఇది తప్పనిసరి ఎక్స్పో. సౌండ్, లైట్ రెంటల్ కంపెనీల కోసం ప్రో ఆడియో, పబ్లిక్ అడ్రస్, లైటింగ్, ఎల్ఈడి స్క్రీన్ ఉత్పత్తుల విస్తృత శ్రేణి ప్రదర్శించబడుతుంది, ఇందులో 150కి పైగా కంపెనీలు తమ స్థిరమైన మరియు పేరొందిన బ్రాండ్లను అందిస్తాయి," అన్నారు. మాన్యువల్ డయాస్ ప్రకారం, ఎక్స్పో యొక్క ప్రధాన లక్ష్యం చిన్న మరియు మధ్యస్థాయికి చెందిన వ్యాపారాలను ప్రోత్సహించడం, భారతదేశంలో పారిశ్రామికతను ప్రేరేపించడం. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా డీజే ఎక్స్పో, పరిశ్రమలో కొత్త, పెద్ద వ్యాపార అవకాశాలు, భవిష్యత్తు పెట్టుబడి అవకాశాలపై దృష్టి పెట్టుతుంది.

IN THE COURT OF THE HON'BLE
1st SENIOR CIVIL JUDGE
CITY CIVIL COURTS :: AT
HYDERABAD
S.O.P. No. 47 OF 2025

Between:
Daakoju Narasamani ...Petitioner
And
1. The Post Master, Hydershahkote Post Office, Hyderabad-500091
2. All Concerned ...Respondents
To
1. All Concerned

Please take notice that all the general public is informed that, the above named petitioner have filed the above suit for succession certificate , the petitioner is only legal heirs and successors of Late Daakoju Venkata Raja Rao and the same is posted on 14-07-2025, at 10:30 AM, on the file of above Hon'ble court for any objections. As such any person or persons have any objections to declare the petitioner herein as successor / legal heir of Late. Daakoju Venkata Raja Rao, make it convenient to appear either in person or through an advocate, before the above court on above mentioned date and time. Failing which, the matter will be decided as prayed.

// BY THE ORDERS OF THE HON'BLE COURT //
M/s. SATYA LAW CHAMBER
P. SATYANAND
Advocate
ADDRESS FOR SERVICE:
H. No.9-50/A/1, Hanuman Nagar Colony, 1st floor, Beside S.R. Digi School, Boduppal, Hyderabad-500092, Cell: 9182220670
Counsel for Petitioner

IN THE COURT OF THE XX
JUNIOR CIVIL JUDGE, C.C.C.
AT: HYDERABAD
O.S.NO. 1721 OF 2025

Between:
1) Chinnareddy Sujana Kumari, W/o Late Gollamandula Jayaraj Reddy, aged 71 yrs, occ: Retired Govt. Employee, 2) Gollamandula Harsha Vardhan Reddy S/o Late Gollamandula Jayaraj Reddy, aged 26 yrs, occ:_Private Employee, Both R/o Flat No. 402, H.No. 4-1-1108/1 to 20, Tilak Road, Abids, Hyderabad-500001. ..Plaintiffs.
and
1) The Tahsildar, Nampally Mandal, Nampally, Hyderabad.
2) All Concerned. .Defendants.
To,
All concerned

NOTICE

Please take notice that the above said plaintiffs filed this suit for Declaration vide O.S. No. 1721 of 2025 on the file of Hon'ble XX Junior Civil Judge, City Civil Court, Hyderabad to declare the plaintiffs as the Legal Heirs of Late Gollamandula Jayaraj Reddy S/o Gollamandula Ratnam Reddy who died on 1.05.2024. As such any person or persons is having any legal right or interest in the above said matter my appear in the said suit before the said Hon'ble XX Junior Civil Judge, City Civil Court, Hyderabad, either in person or through pleader on 24.07.2025 at 10.30 A.M. failing which the Hon'ble Court shall proceed with the matter and pass appropriate orders as per law.

Hyderabad,
Dt. 1.07.2025
//BY THE ORDERS OF THE COURT//
Z.H. JAVID, MOHD. FAZLUR RAHMAN, SHAJIA FATIMA,
Advocates
D.No.10-2-346/19, Habeeb Complex, Mallepally, Hyderabad
COUNSEL FOR THE PLAINTIFFS

# బోనాలను శాంతియుతంగా జరుపుకోవాలి: వెంకట్ రెడ్డి, కుషాయిగూడ ఏసీపీ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: బోనాల ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో శాంతియుత వాతావరణంలో ఆనందోత్సాహాలతో ఘనంగా జరుపుకోవాలని కుషాయిగూడ ఏసీపీ వెంకట్ రెడ్డి సూచించారు. గురువార సఫిల్ గూడా ట్యాంక్ బండ్ వద్ద గల కట్ట మైసమ్మ టెంపుల్ వద్ద ఆలయ కమిటీ సభ్యులతో బోనాల ఉత్సవాల ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఏసీపీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... బోనాల సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని, ముఖ్యంగా తోట్టెల ఊరేగింపు, రంగం, పోతురాజు ఊరేగింపు కార్యక్రమాల ను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాల ని సూచించారు. మల్కాజిగిరిలో ఈ నెల 20వ తేదిన జరగబోయే బోనాల ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలని, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయ నున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ మెంబర్స్ కు ఆయన పలు సలహాలు, సూచనలు చేశారు. సీసీ టీవీ ఏర్పాటు, ట్రాఫి క్ నియంత్రణ, క్యూలైన్, వెహికల్ పార్కింగ్ సౌకర్యాలపై ఆయన చర్చించారు. ఈ కార్య క్రమంలో మల్కాజిగిరి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ నర సింహ, ఎస్సై రమేష్, కమిటీ ఆర్గనైజర్స్, నాయకులు రాధాకృష్ణయాదవ్, బాలలింగం, జీడి. బాలచందర్ గౌడ్, వెంకటేష్ ముదిరాజ్, పూలపల్లి లక్ష్మణ్ యాదవ్, సంతోష్, చంద్ర శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఏఐతో ఉద్యోగ, వ్యాపార రంగాలలో పెను మార్పులు

## మారుతి టెక్నాలజీస్ ఎండి, విబిజి గ్లోబల్ ప్రెసిడెంట్ మారుతి గుప్త

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రస్తుతం కంప్యూటర్ రంగంలో కృత్రిమమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో ఉద్యోగాలలో వ్యాపార రంగాలలో పెను మార్పులు సంభవిస్తున్నాయని మారుతి టెక్నాలజీస్, ఎండి విబిజి గ్లోబల్ ప్రెసిడెంట్ మారుతి గుప్త చెప్పారు. గురువారం మారుతి టెక్నాలజీస్ కేంద్ర కార్యాలయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కు సంబంధించిన జూలై నూతన తరగతుల ప్రారంభానికి సంబంధించిన గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మారుతి గుప్త మాట్లాడుతూ ప్రస్తుతం ఏ రంగంలోనైనా ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ వినియోగం పెరిగిందని ప్రతి ఒక్కరూ దానిపైన అవగాహన పెంచుకోకుంటే ఈ పోటీ ప్రపంచంలో వెనుకబడిపోతారని ముఖ్యంగా వ్యాపార రంగాలలో ఉన్న వాళ్ళు, విద్యార్థులు, ఐటీ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులు ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ నేర్చుకొని వారి నైపుణ్యాన్ని పెంచుకోవాల్సిన ఆవశ్యకత ఏర్పడిందని, దీనిని దృష్టిలో ఉంచుకొని మారుతి టెక్నాలజీస్ ఆధ్వర్యంలో రియల్ టైం అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీలచే ప్రస్తుతం ఐటీ రంగంలో డిమాండ్ ఉన్న డాటా సైన్స్ , జనరేటివ్ ఏఐ,డిజిటల్ మార్కెటింగ్ విత్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోర్సులలో ఫీజులో ప్రత్యేక రాయితీతో జులై 15




నుండి శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నామని, కోర్సులలో కేవలం పది మందికి మాత్రమే అవకాశం ఉంటుందని పూర్తి వివరాలకు 9966061444 నెంబర్ లో జూలై 12వ తేదీ లోపు సంప్రదించగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో మారుతి టెక్నాలజీస్ సిబ్బంది శివ, సువర్ణ,, యమున,పావని ,శైలేష్ , విబిజి సభ్యులు శ్రీకాంత్ ,సతీష్, సుమన్ ,సంతోష్ ,సునీల్, సారిక ,సాయి బాలకృష్ణ ,శ్రీధర్, విపిన్ తదితరులు పాల్గొన్నారు

# జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే విగ్రహాల ఆవిష్కరణ ఆహ్వానం - గుర్రం పవన్ కుమార్ గౌడ్



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : ఈ నెల 17 వ తేదీన రాణి గంజ్ బస్ డిపో ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన జ్యోతిరావు పూలే, సావిత్రి బాయి పూలే విగ్రహాల ఆవిష్కరణకు హాజరు కావాలని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే ను కూడా ఆర్ టిసి ఉద్యోగుల సంఘం ప్రతినిధులు ఆహ్వానించారు. ఈ మేరకు గురువారం వెస్ట్ మారేడ్ పల్లి లోని ఎమ్మెల్యే కార్యాలయంలో సంఘం గ్రేటర్ హైదరాబాద్ జోన్ గౌరవ అధ్యక్షులు గుర్రం పవన్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నిరంజన్, జోనల్ సెక్రటరీ వెంకట్ ముదిరాజ్, డిపో చైర్మన్ సంపత్ లు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను కలిసి ఆహ్వానం అందజేశారు. తన తండ్రి గుర్రం నర్సయ్య గౌడ్ రాణి గంజ్ డిపోలోనే ఆర్ టి సి డ్రైవర్ గా పని చేశారని, దాంతో తన తల్లిదండ్రులు నర్సయ్య గౌడ్, లక్ష్మీ ల జ్ఞాపకార్థం ఈ విగ్రహాలను తాను ఏర్పాటు చేస్తున్నట్లు పవన్ కుమార్ గౌడ్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వెంకటేష్ గౌడ్, వి.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం వార్డ్ ఆఫీస్, కమ్యూనిటీ హాల్‌లను నిర్మించాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : మిల్కోటి పార్క్ సమీపంలో ఉన్న 300 గజాల ఖాళీ స్థలాన్ని హిమాయత్ నగర్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ అధికారులతో కలిసి గురువారం పరిశీలించారు . అతిపెద్ద డివిజన్ గా ఉన్న హిమాయత్ నగర్లో ప్రజల అవసరార్థం వార్డ్ ఆఫీస్ , కమ్యూనిటీ హాల్ లేకపోవడం బాధాకరమన్నారు. ఈ ఖాళీ స్థలంలో అన్ని డిపార్ట్మెంట్లతో కూడిన ఒక వార్డ్ ఆఫీస్ , కమ్యూనిటీ హాల్ నిర్మించాలని అధికారులను కోరారు. వెంటనే వీటిని నిర్మాణానికి సంబంధించిన కొటేషన్ విధివిధానాలను తయారు చేసి ఉన్నతాధికారులకు పంపాల్సిందిగా ఆమె అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మేలుకోటి పార్క్ యు సి డి డిపార్ట్మెంట్ జాయింట్ కమిషనర్ దేవేందర్ రెడ్డి , ప్రాజెక్టు ఆఫీసర్ రజిత , జూబ్లీహిల్స్ సర్కిల్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఆశా వినోరిక , అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# స్కిల్స్ డెవలప్‌మెంట్ కోసం ఒప్పందం



హయత్ నగర్, మేజర్ న్యూస్: ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ఇంగ్లీష్ విభాగం, కెరీర్ గైడెన్స్ సెల్, తెలంగాణ నైపుణ్య, విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో బెంగళూరు 1, ఫౌండేషన్ తో విద్యార్థులకు స్కిన్ డెవలప్మెంట్ పై అవగాహన కోసం ఒప్పందం చేసుకున్నారు. గురువారం ప్రిన్సిపల్ సురేష్ బాబు, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, లక్ష ఫౌండేషన్ సభ్యులు రవికుమార్, ఆపరేషన్ మేనేజర్ యామిని కేశవ్ తో కలిసి సంతకం చేశారు. కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ మధు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# దీనబంధుకాలనీలో స్వైరవిహారం చేస్తున్న వీధి కుక్కలు

## 8 మందిని కరిచిన కుక్కలు.. శునకాలను బంధించిన సిబ్బంది





కూకట్ పల్లి మేజర్ న్యూస్: కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని దీనబంధుకాలనీలో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. కాలనీలోని గల్లీల్లో సంచరిస్తూ స్థానికులను నోట కరచి గాయపరుస్తున్నాయి. గురువారం ఓ కుక్క ప్రవర్తించి వరుసగా ఎనిమిది మందిని కరవడం స్థానికంగా కలకలం రేపింది. స్థానికులు కొందరిని కుక్కలు రక్తం వచ్చేలా కరవడంతో బస్తీవాసులు భయంతో బెంబేలెత్తిపోయారు. సమాచారం తెలుసుకున్న కాలనీ సొసైటీ అధ్యక్షులు ఎం. మహేందర్ నాయక్ అక్కడికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. కుక్క కాటుకు గురైన పలువురిని ఆయన పరామర్శించారు. విషయాన్ని కూకట్ పల్లి సర్కిల్ ఇంచార్జ్ వెటర్నరీ డాక్టర్ దీపాన్కర్ ను ఆయన ఫోన్ లో సంప్రదించి సమస్య తీవ్రతను డాక్టర్ కు వివరించారు. సిబ్బందిని పిలిపించి సంచరిస్తూ స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్న శునకాలను బంధించారు.

కుక్క కాటుకు గురైన వారు ఆందోళన చెందకుండా వెంటనే చికిత్స తీసుకోవాలని డాక్టర్ దీపాన్కర్ సూచించారు. అనవసరమైన భయాందోళనలను విడిచిపెట్టి సరైన చికిత్స తీసుకోవడం వల్ల ప్రమాదం ఉండదని చెప్పారు. వైద్యులను సంప్రదించి చికిత్స తీసుకోవడంతోపాటు వైద్యుల సూచనలను పాటించి ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని కోరార

# కొండాపూర్‌లో స్మశాన వాటికను అభివృద్ధి చేయండి

## పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీకి మార్తాండ్ నగర్,ప్రేమ్ నగర్ కాలనీ వాసుల విజ్ఞప్తి



కొండాపూర్,మేజర్ న్యూస్ : కొండాపూర్ లో స్మశాన వాటికలను అభివృద్ధి చేయాలనీ ఆదివారం డివిజన్ పరిధిలోని మార్తాండ్ నగర్, ప్రేమ్ నగర్ కాలనీ వాసులు పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీని ఆయన నివాసంలో కలిసి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ సమక్షంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని శ్రీ హరిశ్చంద్ర హిందూ స్మశాన వాటికను అభివృద్ధి చేయాలని ,ప్రహరి గోడ ను నిర్మాణం చేపట్టి , మంచి నీటి వసతి కోసం బోర్ సౌకర్యం కల్పించాలని అదేవిధంగా విద్యుత్ సౌకర్యం కల్పిస్తూ విధి దీపాలను ఏర్పాటు చేయాలని, బర్నింగ్ ఫ్లాట్ ఫార్మ్ లను ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే గాంధీ స్మశాన వాటిక ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, స్మశాన వాటికలో నెలకొన్న అసంపూర్తిగా మిగిలిపోయిన స్మశాన వాటిక ను త్వరలోనే అభివృద్ధి చేస్తామని, అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని,అతి త్వరలో చేపట్టి ప్రజలకు అందుబాటులో కి తీసుకువస్తామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తామని ఎమ్మెల్యే గాంధీ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ హరిశ్చంద్ర హిందూ స్మశాన వాటిక ప్రెసిడెంట్ శ్రీనివాస్ చౌదరి ,వైస్ ప్రెసిడెంట్ తిరుపతి, జనరల్ సెక్రెటరీ సంతోష్, ట్రెజరర్ రాజు, రమేష్ పటేల్, వెంకటేశ్వర రావు, కట్ట శ్రీనివాస్, యాదగిరి, దామోదర్, మహేందర్, ప్రభాకర్ , శివ ,రాజేష్, రమేష్ ,సతీష్, బాలు, వీరభద్ర రెడ్డి మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం



సీతాఫలమండి, మేజర్ న్యూస్: చిలకలగూడా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నామలగుండు ఉప్పర బస్తీకి చెందిన అసిఫ్ ఖాన్‌తో కలిసి సులేమాన్ ఉంటున్నారు. ఇతడు రాజస్తాన్ కు చెందిన వాడు. ఇతను వృత్తి రీత్యా టైల్స్ పని చేస్తుంటారు. జూన్ 30 రోజున పొద్దునే బయటకు వెళ్లిన సులేమాన్ ఖాన్ తిరిగి రాక పోవడంతో అతనితో పనిచేసే వాళ్ళు చిలకలగూడా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యా దు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# కాలనీవాసులు క్రీడా సామాగ్రిని సద్వినియోగం చేసుకోవాలి : పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రతిభ కు పెదరికం అడ్డుకాదు అని , క్రీడలవలన శారీరక శ్రమ తో పాటు మానసిక ఉల్లాసం ఎంతో అవసరం అని ,క్రీడలు శారీరక శ్రమ తో పాటు మానసిక ఆరోగ్యము ఎంతగానో ఉపయోగపడుతుంది అని శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ అరెకపూడి గాంధీ అన్నారు. వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివేకానంద నగర్ కాలనీ, ఈనాడు కాలనీ, మాధవరం కాలనీ, సప్తగిరి కాలనీ, ఆర్కే స్ట్రీట్, వెంకటేశ్వర నగర్ 33 బ్లాక్,వెంకటేశ్వర నగర్ 34 బ్లాక్, వెంకటేశ్వర నగర్ 35 బ్లాక్ ,శాంతి నగర్, రామకృష్ణ నగర్,కమల ప్రసన్న నగర్,రీక్షపుల్లర్స్ కాలనీల యూత్ సభ్యులకు క్రీడా సామగ్రి వాలీబాల్ ,షటిల్, క్యారం బోర్డులు, చెస్, వంటి వివిధ ఆట వస్తువుల కిట్ల ను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ యువతకు, కాలనీల అసోసియేషన్ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ యువత క్రీడా సామగ్రి కిట్లను, వాలీబాల్, క్యారం బోర్డ్ ,చెస్, షటిల్ వంటి క్రీడా కిట్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతిభ , నైపుణ్యత సామర్థ్యాలను వెలికి తీసి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆదేశించారు. మీలో దాగి ఉన్న ప్రతిభ ను సద్వినియోగం చేసుకుంటూ మన ప్రాంతం, తల్లిదండ్రుల పేరు నిలబెట్టే స్థాయికి ఎదగాలని సూచించారు. మీరు ఎంచుకున్న రంగంలో సడలని పట్టుదల, నిరంతరం కృషి తో సాధన చేస్తే అద్భుత విజయాలు మీ సొంతం అవుతాయి అని అన్నారు. ఆరోగ్యకరమైన సమాజం కొరకు ఇటువంటి కార్యక్రమాలు జరగాలని, క్రీడా సామగ్రి ని చక్కగా సద్వినియోగం చేసుకోవాలని గాంధీ అభిలషించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, హరినాథ్, ఎండి ఇబ్రహీం, రాంచందర్, శ్రీనివాస్ రెడ్డి, పురెంధర్ రెడ్డి, చంద్రమోహన్ సాగర్ ,లింగయ్య, శేఖర్, మోజేశ్, లక్ష్మీనారాయణ, దయాసాగర్,మల్లయ్య,అనంత రెడ్డి,మురళి మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేదలకు వరం : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :చంపాపేట డివిజన్ పరిధిలోని చిలక లబస్తీకి చెందిన నిఖిత గత కొంతకాలంగా పలు ఆరోగ్య సమస్యలతో బాధ పడుతున్నారు. వారి యొక్క ఆర్థిక స్థితులు కుటుం బసభ్యులు ఎల్. బి.నగర్ శాసన సభ్యులు దేవిరెడ్డి సుదీర్ రెడ్డి ని సంప్రదించారు.వెంటనే స్పందించిన సుదీర్ రెడ్డి అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 1,50,000(ఒక లక్ష యాభై వేల రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో సింగిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# భారత స్వాతంత్ర్య పోరాటంలో అజేయుడు.. అల్లూరి సీతారామరాజు : డాక్టర్ దాసి నాగరాజు




కొంపల్లి, మేజర్ న్యూస్: భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో అల్లూరి సీతారామరాజు అమరమైన స్థానం పొందారని అని బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసి నాగరాజు గురువారం ఒక ప్రకటనలో అన్నారు. భారత స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా గిరిజనులతో కలిసి గర్జించిన ఈ మహానాయకుడి జయంతిని ప్రతి ఏడాది జూలై 4వ తేదీన ఘనంగా జరుపుకుంటాం. ఆయన గొప్పతనం, త్యాగం, ధైర్యసాహసాలు తరతరాలకు స్ఫూర్తిదాయకం. అల్లూరి సీతారామరాజు 1897 జూలై 4న ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నం జిల్లా పంద్రంగి గ్రామంలో జన్మించారని, చిన్నప్పటి నుంచే దేశభక్తి భావన, ధర్మనిష్ఠ ఆయనలో అలవడినవన్నారు. కొంతకాలం చదువు అనంతరం ఆయన పర్యటనల ద్వారా ప్రజల సమస్యలు, బ్రిటిష్ పాలన కీడు గురించి తెలుసుకున్నారు. 1922–1924 మధ్యకాలంలో అల్లూరి రంపా తిరుగుబాటుకు నాయకత్వం వహించారని, విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాల్లో గిరిజనులపై బ్రిటిష్ వారు అమలుచేస్తున్న అణచివేత చర్యలకు వ్యతిరేకంగా ఆయన పోరాడారు. బ్రిటిష్ పోలీస్ స్టేషన్లపై దాడులు చేసి ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారని, ప్రజల హక్కుల కోసం ఆయుధం ఎత్తిన యోధుడిగా నిలిచారు. గిరిజనుల మనసుల్లో ఆయన "మన్యం వీరుడు"గా నిలిచిపోయారని, ప్రజల కోసం పోరాడిన ధైర్యవంతుడు, త్యాగానికి నిదర్శనమైన మహా నాయకుడిగా ఆయన ప్రజల గుండెల్లో నిలిచారు. బ్రిటిష్ పాలకులకు ముప్పుగా మారిన ఆయనను అడ్డుకోవడం వారికి సాధ్యం కాలేకపోయింది. చివరికి 1924 జూలై 7న మకపా గ్రామం వద్ద ఆయనను కుట్ర పూరితంగా మోసం చేసి బ్రిటిష్ సైన్యం హత్యచేసింది.



ఆయన జీవితం దేశభక్తికి, నిర్భయతకు ప్రతీక. భారత స్వాతంత్ర్యానికి ఆయన చేసిన త్యాగాన్ని చరిత్ర ఎప్పటికీ మరిచిపోదు. భారత ప్రభుత్వం ఆయన జ్ఞాపకార్థం కొన్ని పోస్టల్ స్టాంపులు విడుదల చేయడం, విజయవాడలో అల్లూరి స్మారక మందిరం నిర్మించడం వంటి కార్యక్రమాలు చేపట్టింది. 2022లో ఆయన 125వ జయంతిని గుర్తుగా భారత ప్రభుత్వం ప్రత్యేక వేడుకలు నిర్వహించింది. అల్లూరి సీతారామరాజు చూపిన మార్గం మనకు ఎంతో ప్రేరణనిస్తుందని, దేశ స్వాతంత్ర్యం కోసం జీవితాన్ని అర్పించిన ఈ మహానాయకుడి జయంతిని మనం దేశభక్తితో, గర్వంతో జరుపుకోవాలని డాక్టర్ దాసి నాగరాజు సూచించారు. యువతలో దేశసేవ స్ఫూర్తిని రగిలించే వీరుడు అల్లూరి... భారత మాత సేవకు అంకితమైన అజేయ వీరుడు మన అల్లూరి సీతారామరాజు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా వారికి శతకోటీ వందనాలు!... భారత్ మాతాకీ జై!... జై అల్లూరి!...

# సమస్యలపై పోరాటం

## శ్రీకృష్ణనగర్ బీసీ బ్లాక్‌లో బీజేపీ పాదయాత్ర





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ "సమస్యలపై పోరాటం" అనే నినాదంతో గురువారం శ్రీకృష్ణనగర్ బీసీ బ్లాక్ ప్రాంతంలో జూబ్లీహిల్స్ బీజేపీ పాదయాత్ర నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ సెంట్రల్ డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ లంకల దీపక్ రెడ్డి నాయకత్వం వహించగా, డివిజన్ అధ్యక్షుకు కాట్రాజ్ ఈ యాత్రను సమర్థంగా ముందుండి నడిపించారు. ఈ పాదయాత్రలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడం, వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ నాయకులు ప్రేమ్ కుమార్, గంగారాజు, ప్రసాంత్, జ్ఞానేశ్వర్, పులిరాం, సతీష్, క్రాంతి, స్వప్న కుమారి, కవిత, కల్పనా, సాయి డీ, చంటి యాదవ్, సాయి, శాంతి కుమార్, పవన్,రమణ,పీ. కరణ్ సింగ్, సత్యనారాయణ పాదయాత్రలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను నాయకులకు వివరించారు. ఈ కార్యక్రమం పట్ల ప్రజల్లో మంచి స్పందన వచ్చింది.

## డిఫెన్స్ కాలనీలో...'జియన్ బ్యూటీ పార్లర్' ప్రారంభం




మల్కాజిగిరి, మేజర్ న్యూస్: వివాహది సమయంలో పెళ్ళికొడుకు, పెళ్ళికూతురు లకు వినూత్న వరవడిలో మేకప్ చేసుకునేం దుకు 'జియాన్ బ్యూటీ పార్లర్' ఎంతో ఉప యోగపడుతుందని ప్రముఖ సినీ నటులు లోహిత్ కుమార్ , యామిని లు పేర్కొన్నారు. గురువారం నేరేడ్ మెట్ డివిజన్ డిఫెన్స్ కాల నీలో కె.కవిత ఏర్పాటు చేసిన జియాన్ బ్యూ టీ పార్లర్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యూటీషన్ కోర్సు నేర్చుకుని మహిళలు తమ సొంత కాళ్లపై నిలబడే విధంగా బ్యూటీ పార్లర్ ఏర్పా టు చేసుకుంటే వారికి ఎంతో ఉపయోగపడు తుందన్నారు. జియన్ బ్యూటీ పార్లర్ వివిధ రకాలైన అధునాతన ఫేషియల్స్ ద్వారా మహి ళలను మరింత అందంగా మారుస్తుంద న్నారు. జియాన్ బ్యూటీ పార్లర్ ప్రారంభానికి రావడం తమకు చాలా సం తోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ బిజెపి నాయకులు శ్రీధర్, స్థానిక నాయకులు ప్రవీణ్ గౌడ్ , తుపాకుల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## ఏకలవ్యుని జయంతోత్సవాలను అధికారికంగా జరపాలి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఎరుకల జాతికి ఆరాధ్యుడైన ఏకలవ్యుని జయంతోత్సవాలను ప్రభుత్వం అధికారికంగా జరపాలని తెలంగాణ ఎరుకుల ప్రజా సమితి నేతలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు కెమసారం తిరుపతి ఇతర నేతలతో కలిసి మాట్లాడారు. ఏకలవ్య జయంతిని జూలై 1 నుంచి 6 వరకు ప్రతి ఏటా తమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని అన్నారు. గురు శిష్య బంధాన్ని చాటి చెప్పే ఏకలవ్యుని విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పైన ఏర్పాటు చేయాలని కోరారు. ఆయన జయంతిని ప్రతిఏటా ప్రభుత్వం రూ .33 లక్షల ఖర్చుతో ఘనంగా నిర్వహించాలన్నారు. ఎన్నికల హామీ మేరకు ఎరుకుల కార్పొరేషన్ ను తక్షణమే ఏర్పాటు చేయాలని ఉన్నారు. ప్రభుత్వాలు మారిన ఎరుకల జాతి స్థితిగతులు మారటం లేదని ఆవేదన చెందారు. వచ్చే ఏడాది నుంచైనా ఏకలవ్యుని జయంతోత్సవాలను ప్రభుత్వం అధికారికంగా జరిపేందుకు ముందుకు రావాలని కోరారు . రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి తమ డిమాండ్లను నెరవేర్చాలని ఈ సందర్భంగా నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర నేతలు నడిగడ్డ కుమారస్వామి, లోకిని పోచయ్య, ఉండ్రాళ్ల ఎల్లయ్య, తిరుపతి, పోచయ్య పాల్గొన్నారు.

## హరిహర వీరమల్లు ట్రైలర్ రిలీజ్ వేడుకలలో పాల్గొన్న జనసేన నాయకులు : ప్రేమ కుమార్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బాలానగర్ విమల్ థియేటర్ లో ప్రదర్శించిన హరిహర వీరమల్లు ట్రైలర్ రిలీజ్ కార్యక్రమమునకు కూకట్ పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, జన జనసేన నాయకులు పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న అక్కా చెల్లెళ్ల భరతనాట్య అరంగేట్ర ప్రదర్శన



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 3 : ప్రముఖ భరతనాట్య, కూచిపూడి నృత్య గురువు డాక్టర్ రమాదేవి నల్ల శిష్యులు గుండు శ్రీ లక్ష్మి శ్రేష్ఠ, గుండు శ్రీత అక్కాచెల్లెళ్ల భరతనాట్య అరంగేట్ర సాంప్రదాయ నృత్య ప్రదర్శన శ్రీవారి పాదాలు డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలోరవీంద్రభారతిలో నిర్వహించారు . కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్ గిరి, డిఆర్ఓ హరిప్రియ, తెలంగాణ సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ, చంద్రమౌళి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హైదరాబాదులో శ్రీవారి పాదాలు అకాడమీ స్థాపించి కొంతమంది విద్యార్థులతో స్థాపించి గత పది సంవత్సరాల కాలంలో నేడు దాదాపు 250 మంది విద్యార్థులు గురువు రమాదేవి నల్ల వద్ద శిష్యరికం తీసుకుంటున్నారని తెలిపారు. అక్కా చెల్లెలు ఇద్దరు గురువు రమాదేవి మార్గదర్శకంలోనే ముందు నుండి భరత నాట్యాన్ని అభ్యసించి ఇతర రాష్ట్రాలలో ప్రదర్శనలు ఇవ్వడం సంతోషదాయకమన్నారు. గుండు లక్ష్మి శ్రేష్ఠ ( 11) సంవత్సరాల వయస్సులోనే నాట్యాన్ని ప్రారంభించి ప్రస్తుతం బ్యాచిలర్స్ ఇన్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ పూర్తి చేసిందని పేర్కొన్నారు. గుండు శ్రీత నాట్యం పై మక్కువతో 9 సంవత్సరాల వయసులో ప్రారంభించి ప్రస్తుతం ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం చదువుతుందని వివరించారు. చదువులో ఎంత ఒత్తిడి ఉన్న క్రమశిక్షణతో వీరిద్దరూ నాట్యం పైన చాలా శ్రద్ధ చూపించి గురువు మెప్పు పొందారని తెలిపారు. తిరుపతి, భువనేశ్వర్, విజయవాడ, బెంగళూర్, కోటి దీపోత్సవం, రాష్ట్రపతి నిలయం ఇలా చాలా సాంస్కృతిక వేదికలపై పలు నృత్య ప్రదర్శనలు ప్రదర్శించారని కొనియాడారు. ప్రభుత్వం గుర్తింపు పొందిన కోర్స్ ద్వారా భరతనాట్యంలో సీనియర్ డిప్లమా పూర్తి చేసి, అదే భరతనాట్యంలో డిగ్రీలను కొనసాగించడానికి శిక్షణ తీసుకుంటున్నారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ప్రదర్శనలు ప్రదర్శించాలని ఆకాంక్షించారు. గుండు లక్ష్మి శ్రేష్ఠ, గుండు శ్రీత ఇరువురు అక్కా చెల్లెలు ముందుగా అలరింపు, పుష్పాంజలి, నటేష కౌత్వం, జతి స్వరం, అష్టలక్ష్మి స్తోత్రం, జావలి, శివతాండవం నృత్యాంశాలు ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. నట్టు వాంగం : డాక్టర్ రమాదేవి నల్ల వొకల్ :చంద్ర రావు, మృదంగం : చంద్రకాంత్, ఫ్లూట్ : ఉమామహేశ్వర్లు వాయిద్య సహకారాన్ని అందించారు.

# 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

## భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ పిలుపు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఉపసంహరించుకోవాలని జూలై 9 న జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి,భవన నిర్మాణ కార్మిక సంఘం ( సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ కోటం రాజు, బిఆర్టియు రాష్ట్ర కార్యదర్శి పి నారాయణ, ఐ ఎఫ్ టియు రాష్ట్ర అధ్యక్షులు జి అనురాధ,స్ఫూర్తి భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎస్ కుమార్, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు విజయ్, బి.ఆర్.ఎస్కే ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కామళ్ళ ఐలన్న పిలుపునిచ్చారు.గురువారం ఏఐటీయూసీ రాష్ట్ర కార్యాలయం హిమాయత్ నగర్ లో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘాల జేఏసీ సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారాంలోకి వచ్చిన బిజెపి నాయకత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం తన కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను మరియు కార్పొరేట్ అనుకూల మతోన్మాద చర్యలను మరింత దూకుడుగా అమలు చేస్తుందని ఆరోపించారు. కార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా వంద సంవత్సరాల లో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను ముందుకు తెచ్చి కార్మిక హక్కులను హరించే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను రక్షించుకునేందుకు కేంద్ర కార్మిక సంఘాలు స్వతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె , రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జులై 4 5 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా బైక్ ర్యాలీ నిర్వహించాలని ఆరు ,ఏడు ,ఎనిమిది తేదీలలో అడ్డాల వద్ద 9వ తేదీ న జరిగే సమ్మె జయప్రదం చేయాలని ప్రచార జాతర నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో భవనిర్మాణ కార్మిక సంఘం (ఏఐటియుసి) రాష్ట్ర అధ్యక్షులు ఏం ప్రవీణ్ కుమార్ వర్కింగ్ ప్రెసిడెంట్ గన్నారపూ రమేష్, కమతం యాదగిరి,భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) రాష్ట్ర గౌరవాధ్యక్షులు వంగూరి రాములు, స్ఫూర్తి సంఘం అధ్యక్షులు జి చంద్రమౌళి కార్యదర్శి ఎన్ రవి, సిహెచ్ శ్రీనివాస్, సరళ, రాజులి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి : కార్పొరేటర్ శ్రవణ్





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ కోరారు. గురువారం శివ పురిలోని తన కార్యాలయంలో కార్పొరేటర్, ట్రాన్స్ కో డి.ఈ అన్వార్ పాషా, ఇతర అధి కారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రవణ్ మాట్లా డుతూ..డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో 3 ఫేస్ లైన్ కన్వర్షన్, పాడైపోయిన పోల్స్ మరమ్మత్తు, సఫిల్ గూడ పార్క్ వద్ద 33 కేవీ హైటెన్షన్ లైన్ షిఫ్టింగ్, చెట్లకొమ్మలు నరికి వేత, నరికి పడేసిన కొమ్మలు తొలగింపు, కొత్త స్పెసర్లు, యాంగిళర్లు ఏర్పాటు, శానిటైజషన తదితర సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు. వెంటనే వీటికి కావాల్సిన నిధు లు మంజూరు చేసి పనులు పూర్తి చేస్తామని ఈ సందర్భంగా అధికారులు హామీనిచ్చారు. సమావేశం అనంతరం కార్పొరేటర్, సఫిల్ గూడ లేక్ పార్క్ వద్ద 33 కేవీ హైటెన్షన్ లైన్ ను సందర్శించారు. ట్రాన్స్ ఫార్మర్ల వద్ద ఫెన్సింగ్ వేయాలని కార్పొరేటర్ కోరగా, ఫెన్సింగ్ వల్ల చెత్త పేరుకుపోయి, అగ్నిప్రమా దం సంభవించే ప్రమాదం వుందని అధికారు లు వెల్లడించారు. కానీ, తప్పకుండా విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల వద్ద చెత్త తొలగింపుకు చర్య లు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఇ చంద్రశేఖర్, ఏఇలు శ్రీనివాస్, క్రిస్టినా, నవీన్, హార్టికల్చర్ డిపార్ట్ మెంట్ రాజు, శానిటరీ సూపర్ వైజర్ శ్రీనివా స్, గిరి, రాంకీ జ్యోతి, బీజేపీ నాయకులు విజయకుమార్, నందు యాదవ్,మాధవ్, వెంకట్ మురళి తదితరులు పాల్గొన్నారు. మూడు గుళ్ళ వద్ద స్పెషల్ శానిటైజషన్ డ్రైవ్...ఓల్డ్ నేరేడ్ మెట్ సమీపంలోనిమూడుగుళ్ళ వద్ద నుండి అంబేద్కర్ భవన్, దినకర్ నగర్, హరిజన బస్తి, హిల్ టాప్ కాలనీలలో నిర్వ హించిన శానిటైజేషన్ స్పెషల్ డ్రైవ్ ను కార్పొరేటర్ శ్రవణ్ పర్యవేక్షించారు. ఈ సంద ర్భంగా రోడ్లపై బురద, మట్టికుప్పలు, చెత్తను పారిశుధ్య సిబ్బంది శుభ్రం చేశారు. ఈ కార్య క్రమంలో ఏఎంఓహెచ్ మంజుల, ఎస్ఎఫ్ఏ లు బాలమణి, గిరి, శ్రీశైలం, ఏఇ నవీన్, బీజేపీ నాయకులు నందు, మురళి, మాధవ్, జహం గీర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## 'సురభి వారధి ఫౌండేషన్' ఆధ్వర్యంలో నోట్ బుక్స్ పంపిణీ

### పేదల సేవలోనే నిజమైన సంతృప్తి : డాక్టర్ ఎంబీఆర్ కామేశ్వరరావు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: పేదల సేవలోనే తనకు నిజమైన సంతృప్తి లభిస్తుందని 'సురభి వారధి ఫౌండేషన్' సేవా సంస్థ ఛైర్మన్ డాక్టర్ ఎంబీఆర్ కామేశ్వరరావు అన్నారు. గురు వారం ఆయన 60 మంది పేద విద్యార్థులకు రూ 12,000 ఖర్చుతో నోట్ బుక్స్, ఇతర స్టేషనరీ సామాగ్రిని పంపిణీ చేశారు.ఆశ్రిత సహాయంతో తిరుమలగిరి, మడ్ ఫోర్ట్ బస్తీ అభ్యాస కేంద్రంలో 4 నుండి 10 తరగతి వర కు చదువుతున్న 60 మంది పేద విద్యార్థుల కు 220 లాంగ్ నోట్ బుక్స్, పెన్సిల్స్, పెన్స్ అందజేశారు. అనంతరం డాక్టర్ ఎంబీఆర్ కామేశ్వర్ రావు మాట్లాడుతూ..ఈ సేవా కార్యక్రమానికి దాతలు అమెరి కాకు చెందిన ఉష రూ 10,000, జితేందర్ జైన్ తన తల్లి విమలదేవి జైన్ జ్ఞాపకార్థం మరో రూ 2000 రూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమ నిర్వహణలో పర్వ తాలు, రాము, జి.వెంకట్ రెడ్డి, సునీత తదిత రులు పాల్గొన్నారు.

## సాహిత్య సభలుగా ఇనాక్ పుట్టినరోజు వేడుకలు



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ప్రేమే తన సాహిత్యం మూలమని పద్మశ్రీ ఇనాక్ పేర్కొన్నారు. సదస్సు నిర్వహించి గంధం అరుణఓ పుస్తకాన్ని తీసుకురావడం ఇనాక్ కు బహుమానం ఇవ్వడం అభినందనీయమని సాహితీవేత్త ఏనుగు నర్సింహారెడ్డి పేర్కొన్నారు.కోయికోటేశ్వర్ రావు ప్రధాన ప్రసంగం చేశారు.రేణుకా ప్రభాకర్ శిష్యులు చేసిన నాట్యం అల్లరించింది.అగ్రవర్ణ స్వభావాన్ని వ్యతిరేకించడమే దళితవాదం అని ఏనుగు పేర్కొన్నారు

. ఆత్మవిశ్వాసం పై దెబ్బ కొట్టినప్పుడు మనిషి తిరగబడతాడని పేర్కొన్నారు.ఇనాక్ జ్ఞానపీటమేనని ఆయన మానవతావాది అని అన్నారు. ఇనాక్ పుట్టినరోజును సాహిత్య కార్యక్రమం గా నిర్వహిస్తున్నారు.అరుణ గంధం మాట్లాడుతూ ఇనాక్ సాహిత్యం –బహుముఖ తత్త్వం అంశంపై కోవిడ్ సమయం లో ఆన్లైన్ లో నిర్వహించిన సదస్సు నిర్వహించామని అన్నారు.సదస్సులో 400 మంది పాల్గొన్నారని తెలిపారు.కోవిడ్ సమయంలో తన తండ్రి చనిపోయారని కాని సదస్సు ను పట్టుదలతో 2 రోజులు నిర్వహించామని 55 మంది ప్రముఖ వ్యాసాలతో పుస్తకం తీసుకువచ్చామని అరుణ తెలిపారు.ఈ కార్యక్రమాన్ని గానసభ అధ్యక్షుడు కళా వీయస్ జనార్ధన మూర్తి నిర్వహించారు. గీతికాశ్రీ రు తి క శ్రీ దేవిక భావజ్ఞ శ్రీనిక జాగృతి లక్ష్మి – బాలలు నాట్యం చేశారు.

## కాంగ్రెస్ నాయకులు బొగ్గారపు శరత్ చంద్ర ఆధ్వర్యంలో, ఉచిత పుస్తకాలు పంపిణీ



ఎల్బీనగర్, మేజర్ న్యూస్: కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొగ్గారపు శరత్ చంద్ర ఆధ్వర్యంలో చైతన్యపురి డివిజన్ ఇందిరా నగర్ లోని ఉన్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో గురువారం ఉచిత పుస్తకాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తా,టీజీఆర్డిసి చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డి హాజరై విద్యార్థులకు పుస్తకాలు పంపిణి చేశారు. పాఠశాల భవన నిర్మాణం పనులను మధ్యలోనే నిలిపివేశారని ఉపాధ్యాయులు, స్థానిక కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా,టీజీఆర్డిసి చైర్మన్ రాంరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లగా...ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టి కి ఈ సమస్యను తీసుకొని వెళ్లి నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా చేస్తామని హామీ ఇచ్చారు. ప్రతి సంవత్సరం 50 వేల పుస్తకాలు పంపిణి చేస్తున్న శరత్ చంద్రను అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు సురేందర్ రెడ్డి, శశిదర్ రెడ్డి, వెంకటేష్ చారి, రవి కేశవ్ నాయుడు, చిన్నా గౌడ్, చరణ్, అరుణ్, విజయ రంగ, బంటి తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ ప్రైవేటీకరణను అడ్డుకుంటాం...




ముషీరాబాద్ మేజర్ న్యూస్ :తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ జేఏసీల ఆధ్వర్యంలో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కన్వెన్షన్ నిర్వహించడం జరిగింది. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలో రెండు డిస్ట్రిబ్యూషన్ కంపెనీలను ప్రైవేటు పరం చేస్తున్నందుకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా (నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ అండ్ ఇంజనీర్స్) ఆధ్వర్యంలో జరిగిన మీటింగులో జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయాలని ఏకగ్రీవంగా నిర్ణయించడం జరిగింది. ఉత్తరప్రదేశ్ డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థను ప్రైవేటీకరిస్తే దేశవాప్త సమ్మె చేయడానికి వెనకాడబోమని హెచ్చరించారు. ఈ మీటింగ్ లో సుదీప్ దత్త, కన్వీనర్, నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ అండ్ ఇంజనీర్స్ %ఽ% నేషనల్ జనరల్ సెక్రటరీ, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ లో గత 7 నెలలుగా (210 రోజులు) నిరవధికంగా విరామం ఇవ్వకుండా చేస్తున్న పోరాటానికి దేశవ్యాప్తంగా ఉన్న విద్యుత్ ఉద్యోగులు అందిస్తున్న సహకారానికి అభినందనలు తెలిపారు.

మోహన్ శర్మ, నేషనల్ జనరల్ సెక్రటరీ, ఆల్ ఇండియా ఫెడరేషన్ ఆఫ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్లో జరుగుతున్న విద్యుత్ వ్యవస్థ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పోరాడుతున్న విద్యుత్ ఉద్యోగులకు అండగా ఉంటామని తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న 27 లక్షల మంది విద్యుత్ ఉద్యోగులు రోడ్లపైకి వచ్చి ఉద్యమం చేయడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఆల్ ఇండియా పవర్ ఇంజనీర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఏఐపీఎఫ్) పాట్రన్ అశోక్ రావు గారు మాట్లాడుతూ విద్యుత్ విద్యుత్ ప్రైవేట్ ఇస్తే ధరలు సగటు మనిషికి అందుబాటులో ఉండవని విద్యుత్తు అత్యంత ఖరీదైన వస్తువుగా మారుతుందని రైతులకు మరియు సామాన్య పౌరులకు భారమవుతుందని తెలిపారు. ఎలాగైనా విద్యుత్ ప్రైవేటీకరణను అడ్డుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ సాయిబాబా, కన్వీనర్ రత్నాకర్ రావు, కో-చైర్మన్ శ్రీధర్, కో-కన్వీనర్ బీసీ రెడ్డి మరియు అనిల్ కుమార్, చైర్మన్ రాధాకృష్ణ.ఆంధ్రప్రదేశ్ జేఏసీ చైర్మన్ కృష్ణయ్య, ఇంజనీర్ల సంఘం జనరల్ సెక్రటరీ కే నాగప్రసాద్, కన్వీనర్ రాఘవరెడ్డి, ప్రతాపరెడ్డి, కో చైర్మన్ శేషారెడ్డి పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్‌తో వ్యక్తి గత స్వేచ్ఛను భంగం కలిగించడం దుర్మార్గమైన చర్య : డా. సత్యం శ్రీరంగం

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తప్పు చేసిన వారెవరైనా శిక్షార్హులే...చట్టం నుండి తప్పించుకోలేరు అని - టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. గురువారం జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో ఫోన్ ట్యాపింగ్ లో భాగంగా నా వ్యక్తిగత పొలిటికల్ నెంబర్ రెండు ఫోన్ ఫోన్ ట్యాపింగ్ అయ్యాయని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గత బిఆర్ఎస్ పాలనలో 2023 ఎన్నికల సమయంలో నవంబర్ 14 నుండి 30వ తేదీ వరకు సుమారు 600 ఫోన్లు ట్యాపింగ్ చేసారని సిఐ చెప్పారని అన్నారు. అందులో నా నెంబర్లు ఉన్నాయని చెప్పారు. ఇందులో కేసీఆర్, ఆనాటి పాలకుల ఆలోచన ప్రతిపక్ష పార్టీలు బ్రతకొద్దని, ట్యాపింగ్ ఆయుధంతో రాజకీయ నేతలను, సినీ ప్రముఖులను, వ్యాపారవేత్తలను, న్యాయ మూర్తులను అందరిని బ్లాక్ మెయిల్ చేసి అందరి జీవితాలతో ఆడుకున్నారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ చేసి అనేక కుటుంబాలలో చిచ్చు పెట్టి, ప్రతిపక్ష నాయకులకు నిద్రలేకుండా చేసి, వారు చేసే పనులను తెలుసుకోని బ్లాక్ మెయిల్ చేసి రాజకీయంగా వాడుకున్న దుర్మార్గమైన చర్య ఈ తెలంగాణ రాష్ట్రంలో జరిగితే దేశం మొత్తం ఉలిక్కిపడింది అని అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ గత 8 ఏళ్లపాటు ఫోన్ ట్యాపింగ్ లు చేసారని, ఆ నాటి ప్రతిపక్ష నేత, నేటి ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్టుగానే అవినీతి చేసిన వాళ్ళని చట్టం ముందు నిలబెడుతా ప్రభాకర్ రావు మీరు ఏ దేశంలో దాక్కున్నా తెలంగాణకు పిలిపిస్తా చట్టం ముందు నిలబెట్టే బాధ్యత నాది అని అన్నారు, ఈ రోజు అదే జరుగుతుంది అని అన్నారు. ఈ ఫోన్ ట్యాపింగ్ లో ఎస్ బిఐ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుని మిగితా నిందితులందరిని వెంటనే శిక్షించాలి అని డిమాండ్ చేసారు.



# గెలుపే లక్ష్యంగా జూబ్లీహిల్స్ బరిలో నిలుస్తున్నాం ..

### - అభ్యర్థిగా కంచర్ల మంజుష - టిఆర్ఎస్ (డి) రాష్ట్ర అధ్యక్షుడు నరాల సత్యనారాయణ వెల్లడి




హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : రానున్న జూబ్లీహిల్స్ ఎన్నికల బరిలో తమ పార్టీ తరపున కంచర్ల మంజుషను అభ్యర్థిగా నిలుపుతున్నామని తెలంగాణ రక్షణ సమితి (డి) రాష్ట్ర అధ్యక్షుడు నరాల సత్యనారాయణ వెల్లడించారు. గెలుపే లక్ష్యంగా ఎన్నికల బరిలో నిలుస్తున్నామని ఆయన ప్రకటించారు. ఈ మేరకు గురువారం బషీర్ బాగ్, ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శంకర్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు శ్యామలతో కలిసి ఆయన మాట్లాడారు. జూబ్లీహిల్స్ పారిశ్రామిక ప్రాంతమైన, బస్తీలలో ఉన్న ప్రజల సంక్షేమాన్ని ప్రభుత్వాలు గాలికి వదిలేసాయన్నారు. ప్రజా సమస్యలే తమ ఎజెండాగా ప్రజల ముందుకు వెళుతున్నామని చెప్పారు. పేదవారి కలలను తమ పార్టీ నిజం చేస్తుందని అన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు పాదయాత్రను నియోజకవర్గంలో చేపడుతున్నట్టు తెలిపారు. తమ పార్టీలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా పని చేస్తున్న విద్యావంతురాలైన కంచర్ల మంజుషను అభ్యర్థిగా బరిలో నిలుపుతున్నామని అన్నారు. ప్రజలు తమ అభ్యర్థిని గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈనెల 19న కనకచర్ల లింకు ప్రాజెక్టుపై ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ చిగుర్ల రాజు, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శివప్రసాద్ , మహిళా నేత స్వరూప, నాగభూషణం, రేఖ, శారద, శ్రీలత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నేటి సభను విజయవంతం చేద్దాం

### - హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపు - డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దెంది శశిధర్ రెడ్డి

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :నేడు మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్ లోని ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల మున్సిపల్ గ్రామ వార్డు స్థాయి అధ్యక్షుల భారీ సభను విజయవంతం చేద్దామని హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దెంది శశిధర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పాల్గొనే బహిరంగసభకు మన టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మధుయాష్కీ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించే భారీ ర్యాలీలో హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ కుటుంబ సభ్యులంతా పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ప్రజాపాలనలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగ పరిరక్షణ కోసం నేడు కాంగ్రెస్ పార్టీ నాయకులతో నిర్వహించే ఆత్మీయ సమావేశానికి హాజరయ్యే ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే కు ఎల్బీనగర్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ కుటుంబ సభ్యులమంతా భారీ స్వాగతం పలుకుదామని అన్నారు.



## నూతన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్ రావుకు శుభాకాంక్షలు తెలిపిన కుమార్ యాదవ్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : రాష్ట్ర బీజేపీ నూతన అధ్యక్షుడు ఎన్నికైన మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు వారి నివాసంలో బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ రామ్ చందర్ రావు సుదీర్ఘ కాలం పాటు రాజకీయాలలో ఉండి తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానాన్ని సంపాదించుకున్నారు అని అన్నారు. ఉస్మానియా విద్యార్థి నాయకుడిగా విద్యారంగ సమస్యలపై అనేక పోరాటాలు చేసి లాటి తూటాలను ఎదుర్కొని నిలబడ్డ నిక్కర్సైన నాయకుడు రామచందర్ రావు అన్నారు. ఎక్కువ విప్లవ విద్యార్థి సంఘాలు మరొకరికు నక్సలైట్ల ఎదురుదెబ్బలను సైతం తట్టుకొని తన జీవితం దేశం కోసం అర్పితం అంటూ ఎంతటి త్యాగానికైనా సిద్ధమైనటువంటి వ్యక్తి రామచందర్ రావు అని అన్నారు. ఇలా అనేక ఉద్యమాలు సాగించి భారతీయ జనతా పార్టీ ఎదుగుదలకు క్రియాశీలకంగా పనిచేస్తూ ఎమ్మెల్సీగా గెలిచి తెలంగాణలో ఉన్న యువత సమస్యలపై అసెంబ్లీలో గలమెత్తడు, అలాగే న్యాయవాదిగా కూడా పార్టీ కార్యకర్తలకు అండదండగా నిలిచి పార్టీ కోసం పని చేసిన వ్యక్తి రాష్ట్ర అధ్యక్షుడు అవడం సంతోషకరమన్నారు.

## మల్లికార్జున్ నగర్‌లో యుఎల్ సీ సమస్య పరిష్కరించాలి : ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గౌతంనగర్ డివిజన్ పరిధిలోని మల్లి కార్జున్ నగర్ లో దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న యుఎల్ సి సమస్య పరిష్కారానికి జిల్లా కలెక్టర్ తగిన చర్యలు తీసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మె ల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. గురువారం ఆయన గౌతంనగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్, మల్లికార్జున్ నగర్ కాలనీవాసులతో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మనుచౌదరికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ .. మల్కాజిగిరి నియోజకవర్గంలో దశాబ్ద కాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యల పరి ష్కారంపై తాను ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. అదే విధంగా గౌతంనగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున్ నగర్ ధీర్ఘకాలికంగా యుఎల్ సి సమస్య ఉందని, దీని పరిష్కారానికి కలెక్టర్ చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్, బైరు అనిల్ కుమార్, మల్లికా ర్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటయ్య, అచ్యుతారావు, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పీ.జే.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగుల పంపిణీ





జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్ ప్రభుత్వ రౌండ్ టేబుల్ హైస్కూల్లో పీ.జే.ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పీ.జే.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పి విజయ రెడ్డి స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ జీవన్ ప్రకాష్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ యాదవ్ తో పాటు ఇతరులు పాల్గొన్నారు.

# క్రీడా, క్రీడాకారుల అభ్యున్నతికి కృషి



రవీంద్రభారతి, మేజర్ న్యూస్ 3 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలు, క్రీడాకారుల అభ్యున్నతికి కృషి చేస్తుందని తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ ఆథారిటీ ఛైర్మన్ కె.శివసేనారెడ్డి అన్నారు . ఈ మేరకు 20వ జాతీయ షార్ట్ ట్రాక్ ఐస్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో గెలుపొందిని తెలంగాణ రాష్ట్ర క్రీడాకారులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో త్వరలో అమలు కాబోయే క్రీడాపాలసీ నూతన అధ్యాయానికి నాంది పలుకుతుందన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు తగిన ప్రోత్సాహకాలు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఐస్కేటింగ్ పోటీలలో వివిధ విభాగాలలో పతకాలను సాధించి తెలంగాణ రాష్ట్రాన్ని రెండవ స్థానంలో నిలబెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం బంగారు పతకాలు సాధించిన నయనశ్రీ, సన్ఇషితారెడ్డి, వెండి పతకాలు సాధించిన ప్రణవ్ మహదేవ్ లను అభినందించారు. 500 మీటర్స్ పోటీలలో 45.60 సెకండ్స్ లోనే విజయాన్ని అందుకొని ఇండియాలోనే రెండవ వేగవంతమైన ఐస్ స్కేటర్ ప్రణవ్ నమోదు కావడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట శక్తి సూపర్ షీ కోఆర్డినేటర్ కె. విద్యరెడ్డి, కోచ్ లు అబ్దుల్ ఖాదీర్, సయ్యద్ అమీర్ఆలీ, సయ్యద్ ఆషాన్ తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూహెచ్ విద్యార్థి నాయకుడు కరుణాకర్ రెడ్డికి కార్పొరేషన్ ఇవ్వాలి

కూకట్ పల్లి మేజర్ న్యూస్, తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరామ్ ను కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని జేఎన్టీయూహెచ్ విద్యార్థి సంఘాల ప్రతినిధులు కలిసి చేసిన తీర్మానం కాపీని ఇస్తూ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పదవిని జేఎన్టీయూహెచ్ విద్యార్థి నాయకుడు డా. శాడగొండ కరుణాకర్ రెడ్డి ఇప్పించే విధంగా సహకరించాలని కోరారు. ఉద్యమ నాటి పరిస్థితి, నాయకత్వ విషయాలు అన్నింటినీ దృష్టిలో పెట్టుకుని దానికి పూర్తి అర్హుడైన కరుణాకర్ రెడ్డికి ఇవ్వాలని ఆయనను కోరారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ కోదండరామ్ స్పందిస్తూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మాట్లాడి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వంలో నామినేటెడ్ పదవికి కరుణాకర్ రెడ్డిని నియమించాలనే విషయంపై సానుకూలంగా స్పందించారు. ఈ పదవికి డాక్టర్ కరుణాకర్ రెడ్డికి తన పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల



నాయకులు అంబటి విశ్వజ్ఞ, అశోక్ గౌడ్, భాను ప్రకాశ్ నాయక్, ఎర్రవల్లి జగన్, తిరుపతి తేజ తపాల్గొన్నారు.

# పార్టీ సమావేశానికి పెద్ద ఎత్తున తరలిరావాలి

## పార్టీ నేతలు, కార్యకర్తలకు పులిపాటి రాజేశ్ కుమార్ పిలుప



చార్మినార్, మేజర్ న్యూస్: హైదరాబాద్ లోని ఎల్ బీ స్టేడియంలో జరిగే పార్టీ సమావేశానికి పెద్ద ఎత్తున్న తరలి రావాలని పార్టీ నేతలు, కార్యకర్తలకు బహదూర్ పురా కాంగ్రెస్ పార్టీ ఇన్ ఛార్జ్ పులిపాటి రాజేశ్ కుమార్ పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయ్యాక తొలిసారిగా ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే లాల్ బహదూర్ స్టేడియంలో జరిగే కాంగ్రెస్ పార్టీ గ్రామా, మండల, డివిజన్ అధ్యక్షుల సమ్మేళనం సభకు ముఖ్య అతిథిగా విచ్చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి బహదూర్పురా నియోజకవర్గం నుండి భారీ ఎత్తున్న కార్యకర్తలు తరలి రావాలని ఆయన కోరారు. ఈ సమావేశం కోసం బహదూర్ పురా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో పులిపాటి రాజేశ్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సభలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే గారు పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై దిశా నిర్ధేశం చేస్తారని, ఇట్టి సమ్మేళనంలో ప్రతి డివిజన్, బ్లాక్ అధ్యక్షులు, జిల్లా కమిటీ నాయకులూ, అనుబంధ సంఘాల నాయకులూ హాజరు అయ్యి సభను విజయవంతం చెయ్యాలని ఆయన కోరారు.

### డా.యలమంచి ఉదయ్ కిరణ్‌ను సత్కరించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



మాదాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు యలమంచి ఉదయ్ కిరణ్ ప్రతిష్టాత్మకమైన హానరి డాక్టరేట్ , జాతీయ సేవారత్న అవార్డుల పురస్కారం లు అందుకున్న సందర్భంగా తమ బృందంతో కలిసి తెలంగాణ రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శాలువాతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి యలమంచి ఉదయ్ కిరణ్ ను శాలువాతో సత్కరించి, అభినందనలు తెలిపారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ యలమంచి ఉదయ్ కిరణ్ చేసిన సేవలకు గౌరవప్రదమైన గుర్తింపని అన్నారు. ఈ గౌరవంతో మరింత స్ఫూర్తిని పొంది ప్రజా సేవలో నిబద్ధత కలిగిన మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.

### సెంట్రల్ జోన్‌లో ఆటోల్లో పాఠశాలల పిల్లలను తీసుకెళ్ళుతున్న ఆటో డ్రైవర్లను తనిఖీ చేసిన ట్రాఫిక్ పోలీసులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సెంట్రల్ జోన్‌లో పాఠశాలల పిల్లలను ఆటోల్లో పరిమితికి మించి విద్యార్థులను తీసుకెళ్ళుతున్న ఆటో డ్రైవర్లను ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేకంగా తనిఖీ చేయడమేగాక, ఆటో డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఆటో,స్కూలః డ్రైవర్లపై సెంట్రల్ జోన్ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ జోన్ ఏ.సి.పి. ఎస్. మోహన్‌కుమార్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కూడ ఈ తనిఖీలను కొనసాగిస్తామని, నిబంధలను ఉల్లంఘిస్తే వారిమీద కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మన పిల్లల భద్రతకోసం-మనం అందరం కలిసికట్టుగా ముందడుగు వేయాలన్నారు

### గోల్కొండ కోటలో ఘనంగా కొనసాగుతున్న శ్రీజగదాంబిక-శ్రీమహంకాళి

## అమ్మవారి బోనాల ఉత్సవాల సంబరాలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోల్కొండ కోటలోగల చారిత్రాత్మకమైన శ్రీ జగదాంబిక-శ్రీమహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారికి భక్తులు మూడో బోనంను ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా అమ్మవారికి సమర్పించి,తమ మొక్కుబడులను సమర్పించుకు న్నారు. పోతరాజుల విన్యాసాలు,డప్పు వాయిద్యాలు,శివసత్తుల శిగాలు, యువకుల,చిన్నారుల కేరింతలతో గోల్కొండ కోటలోని అమ్మవారి దేవాలయ ప్రాంగణం అంతా బోనాల సంబరాలతో మోరుమ్రోగిపోయింది. ఈ సందర్భంగా ఆలయ పూజారి, ఆలయ కమిటీ చైర్మన్ చిట్టిబాబు,సభ్యులు,ఆలయ ట్రస్ట్ బోర్డు ఈ.వో. సి. వసంతల ఆధ్వర్యంలో ఆలయంలో భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కల్గకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టారు. తోపాటు విద్యుత్,బల్దియా, రెవెన్యూ,పోలీస్ శాఖ,ఆర్.అండ్ బి.,అగ్నిమాపక శాఖ, జలమండలి,సాంస్కృతిక శాఖ,దేవాదాయ శాఖ తదితర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితుల అరెస్ట్

హయత్ నగర్, మేజర్ న్యూస్: ఓ వ్యక్తిని హత్య చేసి నిర్మానుష్య ప్రదేశంలో పడవేసి వెళ్లిన కేసులో పోలీసులు నిందితులను అరెస్టు చేశారు. గురువారం కేసుకు సంబంధించిన వివరాలను నాగోల్ సిఐ సూర్య నాయక్ వెల్లడించారు. వివరాల ప్రకారం జార?ండ్ రాష్ట్రానికి చెందిన అశోక్ మహాతో పది సంవత్సరాల క్రితం హైదరాబాద్ వచ్చి కాచిగూడలో జ్యూస్ పాయింట్ పెట్టుకుని నివసిస్తున్నాడు. మూడు ఏళ్ల క్రితం తన కుటుంబ సభ్యులు కూడా కాచిగూడ కు వచ్చి అశోక్ జ్యూస్ పాయింట్ ఎదురుగానే మరో జ్యూస్ పాయింట్ పెట్టుకొని జీవనం కొనసాగిస్తున్నారు. అయితే అశోక్ సంపాదించే డబ్బులను కుటుంబ సభ్యులకి ఇవ్వకుండా తన తమ్ముళ్ళకి ఇవ్వడంతో భార్య, కొడుకులతో గొడవ జరిగింది. ఐదు రోజుల కింద అశోక్ తన పెద్ద కొడుకు అయిన రాజేంద్ర కుమార్ యాదవ్ ను మనుషులు పెట్టి కొట్టేయడంతో ఇది మనసులో పెట్టుకున్న రాజేందర్, అశోక్ భార్య క్రాంతి దేవి, మరో మైనర్ తో కలిసి నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ నిర్మాణ ప్రదేశానికి తీసుకువెళ్లి అశోక్ పై దాడి చేశారు. అతడు చనిపోవడంతో అక్కడే వదిలిపెట్టి ఫోన్ స్విచ్ ఆఫ్ పెట్టి వెళ్ళిపోయారు. కేసు నమోదు చేసుకున్న నాగోల్ పోలీసులు రెండు బృందాలుగా ఏర్పడి నేరస్తులను పట్టుకుని రిమాండ్ కు తరలించారు. కేసును చేది చారు. చాకచక్యంగా వ్యవహరించిన సీఐ సూర్య నాయక్, ఎస్సై శివ నాగ ప్రసాద్, సిబ్బందిని ఏసిపి కిష్టయ్య అభినందించారు.



# బీవీ పట్టాభిరామ్ సేవలు అద్భుతం

● రాజధాని రెసిడెన్షియల్ స్కూల్ సలహాదారులుగా వ్యవహరించిన పట్టాభిరామ్ ● ఆయన లేని లోటు తీర్చలేనిది ● ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నా ● కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం ● పట్టాభిరామ్ ఆశయ సాధన కోసం కృషి చేయాలి ● రాజధాని రెసిడెన్షియల్ స్కూల్ చైర్మన్ మక్కపాటి చంద్రశేఖర్ రావు

కూకట్‌పల్లి మేజర్ న్యూస్: ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు బీవీ పట్టాభిరామ్ మరణం సమాజానికి తీరని లోటు అని రాజధాని రెసిడెన్షియల్ స్కూల్ చైర్మన్ మక్కపాటి చంద్రశేఖర్ రావు అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా మక్కపాటి చంద్రశేఖర రావు మాట్లాడుతూ పట్టాభిరామ్ రచయితగా, ఇంద్రజాలికుడు, మానసిక వైద్యుడిగానూ ఆయన పేరు ప్రఖ్యాతలు పొందారు. ఇంద్రజాలికుడిగా, రచయితగా తీర్చిద్దుకున్నారు. కాకినాడలో ఉన్నత విద్య చదువుతున్న రోజుల్లో ఎంబేర్ రావు అనే ఇంద్రజాలికుడి నుంచి ఆ విద్యను నేర్చుకున్నారు. ఆ తర్వాత హైదరాబాద్‌లోని ఆహార సంస్థలో ఉద్యోగం చేసే రోజుల్లోనూ సాధన చేసేవారు. 1970 దశకం నాటికి స్వతంత్రంగా రెండుమూడు గంటలపాటు ప్రేక్షకులను కదలనీయకుండా ఇంద్రజాలం ప్రదర్శించే స్థాయికి పట్టాభిరామ్ ఎదిగారన్నారు. ప్రజలను జాగృతం చేస్తూ 1984లో



హైద రాబాద్‌లో కళ్లకు గంతలు కట్టుకుని రవీంద్రభారతి నుంచి చార్మినార్ వరకు స్కూటర్ నడిపి ఇంద్ర జాల విద్యలో తెలుగు నేలపై కొత్త అధ్యాయాన్ని సృష్టించారు. చేతబడి వంటి మూఢనమ్మకాలపై ప్రజలను జాగృతం చేసే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించారు. హిప్నాటిజాన్ని ప్రచారంలోకి తీసుకొచ్చి పలు రుగ్మతలను పోగొట్టవచ్చని నిరూపించారు. అప్పటి సీఎం ఎన్టీఆర్ ప్రోత్సాహంతో ఇంద్రజాలాన్ని జోడించి ప్రభుత్వ పథకాలకు, మద్యపాన నిషేధం వంటి కార్యక్రమాలకు ప్రచారం కల్పించారు. గోదావరి వరద బాధితుల కోసం ప్రదర్శనలు ఇచ్చి తన మానవత్వాన్ని చాటుకున్నారు. దూరదర్శన్‌లో కొన్ని సీరియళ్లతో పాటు పలు సినిమాల్లో నటించారు. జంధ్యాల దర్శకత్వంలో రూపొందిన 'రెండురెళ్లు ఆరు'లోనూ డాక్టర్ పట్టాభిరామ్‌గానే కనిపించడం జరిగిందన్నారు. పలు పత్రికల్లో బీవీ పట్టాభిరామ్ వ్యక్తిత్వ వికాస వ్యాసాలు రాశారు. ఆయన తెలుగుతో పాటు ఇంగ్లీషు, కన్నడ, తమిళ భాషల్లో కూడా రచనలు చేశారు. ఆయన విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణా తరగతులను నిర్వహింంచడంతో పాటు, తల్లిదండ్రుల అవగాహనా సదస్సులు కూడా నిర్వహించారనీ ముఖపాటి చంద్రశేఖర్రావు తెలిపారు. బీవీ పట్టాభిరామ్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పీహెచ్‌డీ పట్టా పొందిన తరువాత సైకాలజీ, ఫిలాసఫీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్లలో స్నాతకోత్తర పట్టా అందుకున్నారు. ఇండియాలోనే కాకుండా.. అమెరికా, ఆస్ట్రేలియా, మలేషియా, థాయ్‌లాండ్, సింగపూర్, అరబ్ దేశాలలో అనేక వర్క్ షాపులు నిర్వహించారనీ తెలిపారు. పట్టాభిరామ్ ఆశయ సాధన కోసం సమాజంలో ఉన్న మేధావులు విజ్ఞులు ఆలోచనపరులు కృషి చేయాలని మక్కపాటి చంద్రశేఖర రావు కోరారు.

# వేడుక..

బీజేపీ రాజ్యసభ సభ్యడు లక్ష్మణ్ పుట్టినరోజును పురస్కరించుకుని బండ మైసమ్మ కమ్యూనిటీ హాల్లో కేక్ కట్ చేశారు బీజేపీ నేతలు పాల్గొన్నారు.గంటా శ్రీనివాస్ వెంకటేష్ దిలీప్ యాదవ్ బాణాల అనిల్ కుమార్ తాటికొండ నర్సింహాచారి శివరాజ్ ప్రభాకర్ ర మేష్ తదితరులు పాల్గొన్నారు. ముషీరాబాద్ వ్యాప్తంగా అన్నడానాలు రక్తదానం శిబిరాలు పుస్తకాల పంపిణి నిర్వహించారుశంషాబాద్ విమానాశ్రయంకు వెళ్లి నగరానికి సాయంత్రం వచ్చిన లక్ష్మణ్ కు ఘన స్వాగతం పలికారు బీజేపీ నేతలు. వానీశ్వరా శాస్త్రి నర్సింగ రావు గోపాల్ లక్ష్మీ నరసింహ దోనేటి సత్యం తదితరులు పాల్గొన్నారు :ముషీరాబాద్ మేజర్ న్యూస్

## ఢిల్లీలో జరిగిన లాల్‌దర్వాజా సింహవాహినీ మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల్లో వర్కల సత్యనారాయణకు ఘన సత్కారం




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః లాల్‌దర్వాజాలోని చారిత్రాత్మకమైన శ్రీ సింహవాహినీ శ్రీమహంకాళి అమ్మవారి 11వ వార్షికోత్సవ బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని న్యూఢిల్లీలో జరిగిన బోనాల ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్ర నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు వర్కల సత్యనారాయణ ప్రత్యేకంగా పాల్గొని,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బోనాల ఉత్సవాల నిర్వాహకులు ప్రత్యేకంగా వర్కల సత్యనారాయణను శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం వర్కల సత్యనారాయణ మాట్లాడుతూ సింహవాహినీ శ్రీమహంకాళి అమ్మవారి బోనాలను గత 10 ఏళ్ళనుంచి దేశ రాజధాని అయిన న్యూఢిల్లీలో అంగరంగ వైభవంగా ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించి తెలంగాణ సంస్కృతి,సాంప్రదాయాలను చాటిచెబుతున్నారని ఆయన చెప్పారు.

## ఢిల్లీ నగరంలో నిర్వహించిన లాల్‌దర్వాజా మహంకాళి అమ్మవారి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న వర్కల సత్యనారాయణ



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః లాల్‌దర్వాజాలోని చారిత్రాత్మకమైన శ్రీ సింహవాహినీ శ్రీమహంకాళి అమ్మవారి 11వ వార్షికోత్సవ బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని న్యూఢిల్లీలో జరిగిన బోనాల ఉత్సవాలు ఆలయ కమిటీ,ఉత్సాహక కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ బోనాల ఉత్సవాల ఊరేగింపులో తెలంగాణ రాష్ట్ర నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు వర్కల సత్యనారాయణ ప్రత్యేకంగా పాల్గొని,అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,ఊరేగింపులో పాల్గొన్నారు. . ఈ సందర్భంగా బోనాల ఉత్సవాల నిర్వాహకులు ప్రత్యేకంగా వర్కల సత్యనారాయణను శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం వర్కల సత్యనారాయణ మాట్లాడుతూ సింహవాహినీ శ్రీమహంకాళి అమ్మవారి బోనాలను గత 11 ఏళ్ళనుంచి దేశ రాజధానిలోని న్యూఢిల్లీలో అంగరంగ వైభవంగా ఆలయ నిర్వాహకులు ఘనంగా నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వర్కల సత్యనారాయణ,బిక్షపతి,ప్రమోద్‌కుమార్, కందాడి ,రాజేష్, వాల్కి, బాబర్ భాయ్, శంకర్,రామరాజు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో 2026లో ఇంటర్నేషనల్ రియల్ ఎస్టేట్ కాన్ఫరెన్స్

## భారతీయ రియల్ ఎస్టేట్ రంగానికి గ్లోబల్ గౌరవం




జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: ప్రపంచ రియల్ ఎస్టేట్ రంగంలో ఒక విశిష్ట ఘట్టంగా, భారత్ ప్రపంచ ప్రఖ్యాత ఇంటర్నేషనల్ రియల్ ఎస్టేట్ కాన్ఫరెన్స్ 2026 ఆతిథ్యం పొంద నుంది. ఈ సదస్సు సెప్టెం బర్ 2026లో హైదరాబాద్ నగరంలో జరగనుందని నేషనల్ అసోసియేషన్ ఆఫ్ రియల్టర్స్ ఇండియా అధికారికంగా ప్రకటించింది. ఈ మహాసభకు హైదరాబాద్ రియల్టర్స్ అసోసియేషన్ , భాగస్వామిగా వ్యవహరించనుంది. ప్రపంచ రియల్టింగ్ రంగానికి ఇది ఓ పెద్ద ముందడుగు. ప్రపంచ స్థాయిలో భారత్ విజయగాథ: ఈ ఘనమైన గ్లోబల్ సదస్సును భారత్‌కు తీసుకురావడంలో -ఇండియా వైస్ చైర్మన్ తరుణ్ భాటియా నాయకత్వం వహించారు. 2024లో కౌలాల ంపూర్‌లో జరిగిన సదస్సులో, **హైదరాబాద్‌ను ఎందుకు ఎంచుకున్నారు?:** హైదరాబాద్ ఒక డైనమిక్ మెట్రోగా అభివృద్ధి చెందుతోంది. ఇంటర్నేషనల్ రియల్ ఎస్టేట్ కాన్ఫరెన్స్ 2026 సందర్భంగా, నగరం ఈ అంశాలను ప్రపంచానికి చూపనుంది: ప్రఖ్యాత అంతర్జాతీయ రియల్ ఎస్టేట్ కాన్ఫరెన్స్. ఇది ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఆసియా ఖండంలోని ముఖ్య నగరాల్లో నిర్వహించబడుతుంది. గతంలో ఇది మనీలా, బాంకాక్, హనోయ్, టోక్యో, కౌలాలంపూర్ వంటి నగరాల్లో జరిగింది. సుమంత్ రెడ్డి (చైర్మన్, -ఇండియా) భారత్‌లో జరిపే అవకాశం పొందటం దేశానికి గౌరవకరం. ఇది గ్లోబల్ పెట్టుబ డులకు భారత్ ఓ కేంద్రంగా మారు తున్నదనే సంకేతం. తరుణ్ భాటియా (వైస్ చైర్మన్, గ్లోబల్ వ్యవహారాల చైర్) "కౌలాలంపూర్‌లో జరిగిన ప్రెజెంటేషన్ భారతదేశం గ్లోబల్ స్టేజీపై సిద్ధంగా ఉందని చాటింది. అమిత్ చోప్రా (ప్రెసిడెంట్) "ఇది భారత్ మెరిపించగల గోల్డెన్ ఛాన్స్. మేం ప్రభుత్వ మద్దతు, పరిశ్రమ నాయకుల ప్రాతినిధ్యం కోరుకుంటున్నాం.

# బర్మా బర్మా "ది స్వీట్ లైఫ్' తో మీ మధుర క్షణాలకు ఆహ్వానం

## హైదరాబాద్‌లో నూతన డెజర్ట్ మెనూ ఆవిష్కరణ

జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: శాకాహార పరంగా పేరొందిన దేశవ్యాప్తంగా పాపులర్ అయిన రెస్టారెంట్ చైన్ బర్మా బర్మా తాజాగా "ది స్వీట్ లైఫ్" పేరుతో ఒక ప్రత్యేకమైన డెజర్ట్ మెనూను విడుదల చేసింది. ఈ మెనూ ద్వారా బర్మీస్ సాంప్రదాయ రుచులను ఆధునిక రూపంలో అందించే ప్రయత్నం జరిగింది. ఈ ప్రత్యేక మెనులో ఏడు రకాల డెజర్ట్స్ ఉన్నాయి, వాటిలో ప్రతీ ఒక్కటి ఆహ్లాదకరమైన మధుర అనుభూతిని అందించడమే లక్ష్యంగా రూపొందించబడింది. మెనూ హైలైట్స్: బర్మీస్ మిల్క్ టీ లా ఫెట్ యే రుచి కలిగిన బాస్క్ చీజ్‌కేక్, యాపిల్ కంపోట్, సినమన్ ఐస్ క్రీమ్ తో. బనానా కాంఫిట్, చాకొలెట్ చాంటిలీ, కాజూ స్ట్రూసెల్‌తో చేసిన మెల్టింగ్ స్పాంజ్ కేక్కుం కుమపువ్వు, పిస్తా, అప్రికాట్‌తో గోల్డ్ చాకొలెట్ షెల్‌లో ఇంటర్నేషనల్ టచ్. ఏడడుగుల చాకొలెట్ కేక్, టార్ట్ చెర్రీ సార్బెట్, టేబుల్‌సైడ్ చాకొలెట్ పోర్‌తో. కొబ్బరి



కస్టర్డ్, పైనాపిల్ కంపోట్, బెర్రీ కేవియర్ టాప్ తో. హనీ కాంబ్, సెనొలినా కేక్ క్రంబుల్‌తో కలిసి పైనాపిల్ రుచి కలిగిన తీపి కల. పావ్లోవా మద్దెలో తయారైన ఈ డెజర్ట్, ట్రోపికల్ ఫ్రూట్ సాల్సా మరియు కొబ్బరి జింజర్ ఐస్‌క్రీంతో అందంగా అలంకరించబడింది.ప్రతిభాపూరిత టీమ్: ఈ ప్రత్యేక డెజర్ట్‌లను ప్రసిద్ధ పేస్ట్రీ చీఫ్ వినేష్ జోష్నీ సహకారంతో బర్మా బర్మా క్యూలినరీ హెడ్ చీఫ్ అంసబ్ ఖాన్ నేతృత్వంలో రూపొందించారు. బర్మీస్ మార్కెట్లు, పండ్ల తోటల వాసన, పండుగల ఆనందాన్ని ప్రతిబింబించేలా ప్రతి డెజర్ట్ రూపుదిద్దుకుంది. వివిధ నగరాల్లో అందుబాటులో ఉంది: ఈ నూతన డెజర్ట్ మెనూ ప్రస్తుతం హైదరాబాద్, ముంబయి, డిల్లీ , బెంగళూరు, అహ్మదాబాద్, కొల్కతాలోని బర్మా బర్మా బ్రాంచ్‌లలో అందుబాటులో ఉంది. కో-ఫౌండర్ అన్కిత్ గుప్తా అన్నారు: డెజర్ట్ అంటే తీపి మాత్రమే కాదు %-% అది ఓ జ్ఞాపకం, ఓ ఆత్మశాంతి, ఓ చిన్న సంతోషం కావాలి. ది స్వీట్ లైఫ్ అనేది అదే భావనతో రూపొందించాం. ప్రతి స్పూన్ అనుభూతిని కలిగించాలి.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
4 జూలై 2025

# దర్గాగా ప్రభుత్వ భూమి కబ్జా

## సర్వేనెంబర్ 336లో రాత్రికి రాత్రి రూములు నిర్మాణం



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతుంటే రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారు. కూకట్ పల్లి మండల పరిధి లోని సర్వే నెంబర్ 336లో గల ప్రభుత్వ భూమిలో విచ్చల విడిగా అక్రమ నిర్మాణాలు వేలుస్తున్నాయి. ఎన్నిసార్లు రూములు కూలగొట్టిన భూకబ్జా దారులు రెచ్చిపోతూనే ఉన్నారు. మండల రెవెన్యూ అధికారులు పలుమార్లు కూలగొట్టినప్పటికీ కబ్జాలు చేయడం వీరికి వెన్నతో పెట్టిన విద్య లాగా మారిపోతుంది. లక్షల రూపాయల విలువలు చేసే ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టడం పరిపాటిగా మారిపోతుంది. ఆల్విన్ కాలనీకి ఆనుకొని ఉన్న సర్వే నంబర్ 336 లో గల ప్రభుత్వ స్థలంలో ఓ భూ కబ్జాదారుడు రాత్రికి రాత్రే గుట్టు చప్పుడు కాకుండా అక్రమ నిర్మాణాన్ని నిర్మించాడు. స్థానికులు మండల అధికారులు కూలగొట్టిన స్థలంలో మళ్ళీ ఎందుకు నిర్మిస్తున్నారని స్థానిక ప్రజలు అడుగుతే వారిపై భూకబ్జారుడు రెచ్చిపోతున్నారని అన్నారు . మండల అధికారులు గతంలో కూల్చి వేసిన ప్రదేశంలో సగం గూడా అడ్డుగా ఉండడంతో దానికి చాటుగా మరొక అక్రమ నిర్మాణం చేపట్టారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టి వారి పట్ల మండలాధికారులు పూర్తిస్థాయిలో అక్రమ నిర్మాణాలను కూల్చివేసి ప్రభుత్వ భూములను కాపాడాలని స్థానికులు కోరుతున్నారు. తిరిగి అక్కడ నిర్మాణం నిర్మించకుండా వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు మండల అధికారులను ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్‌ను సత్కరించిన పాశం కరుణాకర్ బృందం



కూకట్‌పల్లి మేజర్ న్యూస్, ఇటీవల జరిగిన ఎన్నికలలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఘనవిజయం సాధించిన సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ ను పెద్ద అంబర్పేట్ 15వ వార్డు కు చెందిన పాశం కరుణాకర్ పటేల్ మరియు ఆ వార్డు సభ్యులు గురువారం ఘనంగా సత్కరించారు. సరూర్ నగర్ లోని బాపునగర్ లోనీ పురుషోత్తం రావు నివాసంలో పుటం పురుషోత్తం రావు ను పాశం కరుణాకర్ పటేల్ మరియు పాశం జైహింద్, పాశం యాదగిరి, పాశం కరన్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పుటం పురుషోత్తం రావు మాట్లాడుతూ పాశం కరుణాకర్ పటేల్ నేతృత్వంలో మున్నూరు కాపుల సంక్షేమం కోసం పాటుపడాలని మర్పల్లి వార్డు సభ్యులను కోరారు. ఈ సందర్భంగా పాశం కరుణాకర్ మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఘనవిజయం సాధించిన పురుషోత్తమరావు పటేల్ గత నాలుగు దశాబ్దాలుగా కులం సంక్షేమం కోసం పాటుపడుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కార్యదర్శి, అంబర్పేట్ కోఆర్డినేటర్ ఉప్పు సత్యనారాయణ, అనికేత్ కోసిగ, నవీన్ అనంతుల తదితరులు పాల్గొన్నారు.

## టి.ఎంకె.కె.ఎం రాష్ట్ర డైరెక్టర్, యువ తులసి గోశాల ట్రస్టీ ఇందూరి లత తిరుపతి పటేల్ దంపతుల సేవలు అభినందనీయం

**... మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు**

కూకట్‌పల్లి మేజర్ న్యూస్, ఇటీవల జరిగిన మున్నూరు కాపు అధ్యక్ష ఎన్నికలలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఘనవిజయం సాధించిన సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ ను యువ తులసి గోశాల ట్రస్ట్ సభ్యులు ఇందూరి తిరుపతి పటేల్ గురువారం ఘనంగా సత్కరించారు. సరూర్ నగర్ లోని బాపునగర్ లో గల మున్నూరు రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పుటం పురుషోత్తం రావు ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుటం పురుషోత్తం రావు మాట్లాడుతూ మున్నూరు కాపుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్న ఇందూరు లత తిరుపతి పటేల్ దంపతులను అభినందించారు. భవిష్యత్తులో యధావిధిగా మున్నూరు కాపుల సంక్షేమం కోసం పాటుపడాలని సంఘంలో సముచిత స్థానాన్ని కల్పిస్తామని వెల్లడించారు. గో పరిరక్షణ కోసం ఇందూరు తిరుపతి పటేల్ దంపతులు చేస్తున్న కృషిని మరువలేమని పుటం పురుషోత్తం రావు



వివరించారు. ఇందూరి లత తిరుపతి పటేల్ దంపతులు మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా ఘనవిజయం సాధించిన పురుషోత్తమరావు పటేల్ గత నాలుగు దశాబ్దాలుగా కులం సంక్షేమం కోసం పాటుపడుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్ర మంలో మాజీ రాష్ట్ర కార్యదర్శి, అంబర్పేట్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఉప్పు సత్యనారాయణ పటేల్, సంఘం నాయకులు అనంతుల నవీన్ పటేల్, కోసిగ అనికేత్, పాశం కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సేవ..

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : తిరుమల లో శ్రీ వారి సేవ కు కొన్ని షరతులకు లోబడి భక్తులకు అవకాశం ఇస్తారు. ఈ సేవ వారం రోజులు ఉంటుంది. ఇలాంటి పరమ గొప్ప అవకాశం గీతా మూర్తి కి లభించింది. ఈ రోజు నుండి అంటే జూలై 3 వ తేదీ నుండి జులై 9 వ తేదీ వరకు శ్రీ వారి సన్నిధి లో ఎక్కడైనా సేవ చేయడానికి స్లాట్ టీటీడీ వారు ఇస్తారు. మొదటి రోజు తిరుమల పుణ్య క్షేత్రంలో శ్రీ వారి సదన్ లో బీజేపీ తెలంగాణ జాతీయ కౌన్సిల్ సభ్యురాల గీతా మూర్తి కి సేవ చేయడానికి స్లాట్ ఇచ్చారు. వారి తో పాటు రూప శ్రీనివాస్, శ్రీ మతి లీలావతి, మొదలగు వారికి కూడా ఈ స్లాట్ కేటాయించారు



## ఉల్ఫత్ నగర్‌లో దోమల నివారణకు ఫాగింగ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ డీసీ జి.రాజు ఆదేశాల మేరకు ఎంటమాలజీ ఏఇ వనజ ఆధ్వర్యంలో గురువారం రాత్రి మౌలాలి డివిజన్ పరిధి లోని ఉల్ఫత్ నగర్ లో దోమల నివారణ కోసం ఫాగింగ్ నిర్వహించారు. తమ వినతి మేరకు వెంటనే స్పందించి కాలనీలో దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టిన ఏఇ వనజకు, ఇఎఫ్ ఏ నజీర్ లకు ఉల్ఫత్ నగర్ కాలనీ అధ్యక్షుడు హబీబుద్దీన్, షౌకత్,మహమ్మద్ షరీఫ్, రవికుమార్, శమీ, అజీముద్దీన్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎక్సారో టైల్స్ సోలార్ పవర్ ప్రాజెక్ట్ ప్రారంభం

అమీర్ పేట,మేజర్ న్యూస్: దేశంలోని ప్రముఖ టైల్స్ తయారీదారు ఎక్సారో టైల్స్ లిమిటెడ్, గుజరాత్‌లోని ఇదర్‌లోని గోరోల్‌లో 5 మెగావాట్ల డీసీ సోలార్ పవర్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించింది. ఈ విషయమై ఎక్సారో టైల్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ముఖేష్‌కుమార్ బి. పటేల్ మాట్లాడుతూ 25 సంవత్సరాల లీజు భూమిపై ఏర్పాటు చేయబడిన ఈ ప్రాజెక్ట్, తలోద్‌లోని కంపెనీ తయారీ యూనిట్ కోసం ఉద్దేశించబడిందన్నారు. ఇది ప్రస్తుతం ఏటా 21 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను వినియోగిస్తుందని పేర్కొన్నారు. ఈ సోలార్ ప్లాంట్ ద్వారా ఏటా సుమారు రూ5.67 కోట్లు ఆదా అవుతాయని,దీనితో యూనిట్ శక్తి ఖర్చులు 30శాతం తగ్గుతాయని అంచనా వేశామన్నారు. ఇది స్థిరత్వం, ఖర్చు సామర్థ్యం, పర్యావరణ బాధ్యత పట్ల తమ నిబద్ధతను బలోపేతం చేస్తుందని తెలిపారు. 2008లో స్థాపించబడిన ఎక్సారో టైల్స్ దేశవ్యాప్తంగా 15కి పైగా దేశాలకు తమ విట్రిఫైడ్, గ్లేజ్డ్ టైల్స్‌ను ఎగుమతి చేస్తూ, రెండు అత్యాధునిక ఉత్పత్తి సౌకర్యాలతో సంవత్సరానికి 13.2 మిలియన్ చదరపు మీటర్ల సామర్థ్యాన్ని కలిగి ఉందని వెల్లడించారు.

## రావంనగర్‌లో ఎమ్మెల్యే పర్యటన..



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : రాంనగర్ డివిజన్ దయరామర్కెట్ రామాలయం వద్ద మరియు బాకారం పెండిగిర్నీ లైన్ తోపాటు పలు ప్రాంతాలలో స్థానిక బస్తి వాసులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు డ్రైనేజీ. మంచి నీటి సమస్య రోడ్డు స్ట్రీట్ లైట్స్ తదితర సమస్యలపై ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ దృష్టికి తేవడంతో సంబంధిత అధికారులతో సందర్శించి స్థానిక ప్రజలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తన దృష్టికి వచ్చిన పలు సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ముఠా గోపాల్ ఆదేశించారు. డివిజన్ అధ్యక్షులు టీ.శంకర్ ముదిరాజ్.కార్యదర్శి మన్నె దామోదర్ రెడ్డి సీనియర్ నాయకులు ముదిగొండ మురళి. ముచ్చకుర్తి ప్రభాకర్. జి. కాశినాథ్ యాదవ్. బాబు గౌడ్. జ్ఞానేశ్వర్ గౌడ్.పి. విజయకృష్ణ.ఎస్.వెంకటేష్. శ్రీకాంత్ ముదిరాజ్.వెంకటేశ్వర్ రావు.సునీల్.సుబ్రహ్మణ్యం జలమండలి అధికారి మోహన్ రాజు గీత. వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిలకలగూడాలో పరిమితులు మించి నిర్మాణాలు, నోటీసు జారీచేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండి డివిజన్ పరిధిలోని చిలకలగూడా లోని బాలాంజనేయ స్వామి దేవాలయం పక్క వీధిలో పరిమితులను అతిక్రమించి నిర్మాణం కొనసాగిస్తున్నారని స్థానికుల ఫిర్యాదు మేరకు గురువారం రోజున టౌన్ ప్లానింగ్ అధికారులు నిర్మాణం పనులను ఆపివేసి నిర్మాణదారుడికి నోటీసు అందజేశారు.




సౌత్ ఈస్ట్ జోన్ డి.సి.పి. ఆధ్వర్యంలో అదనపు డి.సి.పి.,ఏ.సి.పి.,పలువురు ఇన్‌స్పెక్టర్లు,ఎస్.ఐ.లుకల్సి ప్రత్యేకంగా సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సింగరేణి కాలనీలో కార్డన్ సర్చ్ ఆపరేషన్‌ను నిర్వహించారు.

## హైదరాబాద్‌లోని మియాపూర్‌లో ప్రపంచ స్థాయి మహిళా, పిల్లల ఆసుపత్రిని ప్రారంభించిన లోటస్ హాస్పిటల్స్




హైదరాబాద్, మేజర్‌న్యూస్: హైదరాబాద్‌లోని మియాపూర్‌లో 110 పడకల కొత్త మల్టీ-స్పెషాలిటీ కేంద్రాన్ని ప్రారంభించినట్లు లోటస్ హాస్పిటల్స్ ప్రకటించింది. ఇది మహిళలు, పిల్లలకు అధిక-నాణ్యత, అందుబాటులో ఆరోగ్య సంరక్షణను అందించాలనే తన లక్ష్యంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది.
భారతదేశంలో అత్యంత ప్రఖ్యాత నియోనాటాలజిస్టులలో ఒకరైన డాక్టర్ వి.ఎస్.వి. ప్రసాద్ 2006లో లోటస్ హాస్పిటల్స్ స్థాపించారు. పీడియాట్రిక్, ప్రసూతి సంరక్షణలో ఈ హాస్పిటల్స్ విశ్వసనీయమైన పేరుగా మారింది. ఎయిమ్స్ లో శిక్షణ, యుఎస్, యుకెలలో ఫెలోషిప్‌లతో, డాక్టర్ ప్రసాద్ భారతదేశానికి తిరిగి వచ్చి ప్రపంచ ప్రమాణాలను స్థానిక అందుబాటుతో మిళితం చేసే ఆరోగ్య సంరక్షణ సంస్థను స్థాపించారు. నేడు, ఎన్‌ఏబీహెచ్ గుర్తింపు, క్లినికల్ సమగ్రతలో మూలాలు కలిగిన వారసత్వంతో, లోటస్ హాస్పిటల్స్ ఎవిడెన్స్ ఆధారిత సంరక్షణలో ప్రమాణాలను నిర్దేశిస్తూ ఉంది.
మీడియా సమావేశంలో డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ, మియాపూర్ కేంద్రం అత్యాధునిక వైద్య సాంకేతికతను లోతైన కరుణతో కలపడం అనే లోటస్ తాత్వికతను ప్రతిబింబిస్తుందని అన్నారు. "ప్రతి తల్లి, బిడ్డ జీవితంలో ఉత్తమ ప్రారంభానికి అర్హులు" అని ఆయన అన్నారు. కొత్త ఆసుపత్రి ఈ దార్శనికతను మరిన్ని కుటుంబాలకు చేరువ చేస్తుందని పేర్కొన్నారు.
మియాపూర్ కేంద్రం ప్రసూతి, గైనకాలజీ, నియోనాటాలజీ, పీడియాట్రిక్స్, అనుబంధ రంగాలలోని అనుభవజ్ఞులైన నిపుణుల బృందాన్ని ఒకచోట చేర్చింది. యాంటెనాటల్, నియోనాటల్,పోస్ట్‌నాటల్ కేర్ నుండి హై-రిస్క్ ప్రెగ్నెన్సీ మేనేజ్‌మెంట్, నియోనాటల్ %d% పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ మరియు 24/7 అత్యవసర, డయాగ్నస్టిక్ మద్దతు వరకు సమగ్ర శ్రేణి సేవలను అందిస్తుంది.




ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్. కమలాకర్ రావు మాట్లాడుతూ, అకాల మరియు తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న నవజాత శిశువులను జాగ్రత్తగా చూసుకునే అధునాతన ఎన్ఐసీయూ సామర్థ్యాన్ని గురించి ప్రముఖంగా వివరించారు. సంక్లిష్టమైన పిల్లల అత్యవసర పరిస్థితులను నిర్వహించడానికి ప్రపంచ స్థాయి పీఐసీయూ ప్రాముఖ్యతను డాక్టర్ షేక్ జిలానీ బాషా నొక్కిచెప్పారు. పిల్లలలో ఉబ్బసం, అలెర్జీ పరిస్థితులకు చికిత్స చేయడానికి ఆసుపత్రి యొక్క ప్రోటోకాల్‌లను డాక్టర్ కె. పవన్ కుమార్ వివరించారు. గర్భధారణ మధుమేహం, రక్తపోటు, ఇతర అధిక-ప్రమాదకర గర్భధారణ పరిస్థితులను నిర్వహించడంలో ఆసుపత్రి వైద్యుల నైపుణ్యాన్ని డాక్టర్ ఎం. భవాని నొక్కి చెప్పారు.మహిళల ఆరోగ్యంలో కాస్మెటిక్ గైనకాలజీ, మినిమల్లీ ఇన్వాసివ్ విధానాల పెరుగుతున్న పాత్ర గురించి డాక్టర్ ఎం. లావణ్య మాట్లాడారు. వీటిని ఖచ్చితత్వంతో అందించడానికి లోటస్ ఎలా సన్నద్ధమైందో కూడా ఆమె వివరించారు. ఆసుపత్రిలో తక్కువ కాలం ఉండడం, త్వరగా కోలుకోవడంపై దృష్టి పెడుతూ ఫైబ్రాయిడ్లు, ఎండోమెట్రియోసిస్, పెల్విక్ డిజార్డర్లకు అధునాతన గైనకాలజికల్ సర్జరీలలో బృందం నైపుణ్యాన్ని డాక్టర్ ఇ. అనూష వివరించారు. పిల్లలు కలగడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్న జంటలకు ఆసుపత్రి ఐవీఎఫ్, ఐయూఐ, హార్మోన్ల డయాగ్నస్టిక్స్ ద్వారా సున్నితమైన, సైన్స్ ఆధారిత విధానాలను అందిస్తుందని, దీనికి సహానుభూతితో కూడిన కౌన్సెలింగ్ మద్దతు ఉందని డాక్టర్ మనోజ్ఞ రెడ్డి అన్నారు.
మియాపూర్ కేంద్రంతో కలిపి లోటస్ హాస్పిటల్స్ ఇప్పుడు నాలుగు అధునాతన కేంద్రాలను నిర్వహిస్తోంది. హైదరా బాద్, విశాఖపట్నంలలో రెండేసి చొప్పున ఆసుపత్రులున్నాయి. ఇది ప్రతి తల్లి, బిడ్డ సున్నితమైన, ఫలితాల ఆధారిత సంరక్షణను పొందేలా విశ్వసనీయ, రోగి-కేంద్రీకృత వ్యవస్థను సృష్టించాలనే వ్యవస్థాపక దృష్టిని మరింత ముందుకు తీసుకువెళుతోంది.

## ఘనంగా జగన్నాథ స్వామి రథయాత్ర...



మణికొండ, మేజర్ న్యూస్ (జూలై 3): మణికొండ మున్సిపల్‌లో భక్తి కుటీర్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీ జగన్నాథ స్వామి రథయాత్ర మహోత్సవం నిర్వహించగా ముఖ్య అతిథిగా మున్సిపల్ మాజీ చైర్మన్ కస్తూరి నరేందర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి రథయాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు జితేందర్, కార్యనిర్వాహక అధ్యక్షులు కిరణ్‌కుమార్, మాజీ కౌన్సిలర్ పురుషోత్తం, సినియర్ నాయకులు ముత్యాలు, ప్రభావతి, శ్రీనివాస్, శ్రీపతి, భక్తి కుటీర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజా ప్రతినిధులు సమ్మేళనం విజయవంతం చేద్దాం..



మణికొండ, మేజర్ న్యూస్ (జూలై 3): నేడు ప్రజా ప్రతినిధులు సమ్మేళనం విజయవంతం చేద్దాం అని కాంగ్రెస్ నాయకులు రామక్రిష్టారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు హైదరాబాద్ ఎల్.బి.స్టేడియంలో నిర్వహించే ప్రజా ప్రతినిధులు సమ్మేళనం లో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే పాల్గొని ప్రసంగిస్తారని అన్నారు. దీంతో ప్రతి ఒక్క కార్యకర్తలో నూతన ఉత్సాహం నిండుతుందని అన్నారు. వ్యూహాత్మక ప్రణాళికలు రూపొందించేందుకు ఇది మంచి వేదికగా మారుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నాయకులు, కార్యకర్తలు, స్థానికులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

# లింగందనలో ఆలయ నిర్మాణానికి విరాళం



కేశంపేట, మేజర్‌న్యూస్ (జూలై 03): మండల పరిధిలోని లింగందన గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న పోషమ్మగుడి ఆలయానికి దాతల విరాళాల వెల్లువ కొనసాగుతుంది. గురువారం లింగందన గ్రామస్తుల కోరిక మేరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు బండెల రాజేందర్ రెడ్డి రు.1 లక్ష నూట పదహారు రూపాయలను విరాళంగా అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు లక్ష్మినర్సింహ్మరెడ్డి, నాగిళ్ళ చిన్న రామస్వామి, కృష్ణయ్య, జంగయ్య, కృష్ణ, సురేందర్, రాములు, వినయ్, ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల ఆత్మీయ సమావేశాన్ని
### విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్

గండిపేట్, మేజర్ న్యూస్( జులై 03)రాజేంద్రనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకుల సమీక్ష సమావేశాన్ని గురువారం తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నిర్వహించారు .ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ నేడు ఎల్బీ స్టేడియంలో జరగబోయే కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుల సమ్మేళనం కార్యక్రమానికి ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జునఖర్గే ముఖ్యఅతిథిగా పాల్గొనబోతున్నారు అని తెలిపారు. . ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని ఈ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు ,మండల అధ్యక్షులు, గ్రామ అధ్యక్షులు మరియు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ మ్యాన్ హోల్స్ పైకప్పుకు శాశ్వత పరిష్కారం

జల్ పల్లి, మేజర్ న్యూస్ (జులై 03):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో డ్రైనేజీ మ్యాన్ హోల్స్ పైకప్పు నిర్మాణానికి శాశ్వత పరిష్కారం చేపట్టినట్లు మాజీ కౌన్సిలర్ కె లక్ష్మీనారాయణ తెలిపారు. శ్రీరామ కాలనీ బస్ స్టాప్, బృందావన కాలనీలో డ్రైనేజీ మ్యాన్ హోల్ పై కప్పు లేక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయంపై స్థానిక ప్రజలు మాజీ కౌన్సిలర్

# అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించిన ఎమ్మెల్యే సబితా రెడ్డి

### నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టులపై చర్యలు తీసుకోవాలి



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 03): బడంగ్ పేట్ కార్పొరేషన్లో పలు శాఖల అధికారులు కాంట్రాక్టులతో సమీక్ష సమావేశం స్థానిక ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి నిర్వహించారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నాదర్గుల్, కుర్మల్ గూడ గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై పెండింగ్లో ఉన్న పనులపై కార్పొరేషన్ వివిధ శాఖల అధికారులతో కాంట్రాక్ట్ లు, కార్పొరేషన్ కమిషనర్ సరస్వతి కార్పొరేషన్ కార్యాలయం నందు మాజీ మంత్రి నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ముఖ్యంగా గాంధీనగర్ నుండి నాదర్గుల్ వెళ్లే మెయిన్ రోడ్డు నిర్మాణానికి అంతరాయంగా ఉన్న విద్యుత్ స్తంభాలు చెట్లను నాలుగు రోజుల్లో తొలగించాలని అధికారులకు ఆదేశాలు సూచించారు. అదేవిధంగా రోడ్డు పనులు వారం రోజుల్లో ప్రారంభించాలని విద్యుత్, ఫారెస్ట్ అధికారులను కాంట్రాక్టర్ లకు ఆదేశించారు. కుర్మల్ గూడ జెఎన్ఆర్ఎం అపార్ట్మెంట్ వాసులకు తాగడానికి మంచినీరు అందించాలని హెచ్ ఎం డబ్ల్యు ఎస్ అధికారులను ఆదేశించారు. పలు అభివృద్ధి పనుల టెండర్లు పూర్తయిన ఇప్పటికీ ప్రారంభం కాని పరిస్థితి పై ఆరా తీయగా కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణమైందని, తెలిసి స్పష్టమైనది నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని అవసరమైతే కాంట్రాక్ట్ రద్దు చేసి కొత్త కాంట్రాక్టు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు ఎదుర్కొంటున్న అసౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని టెండర్ల ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి పెండింగ్ పనులను వెంటనే ప్రారంభించాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సరస్వతి, ఇరిగేషన్,ఎలక్ట్రిసిటీ ఫారెస్ట్ అధికారులు, కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

